**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు


# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక


**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు | మంగళవారం 08-04-2025 | సంపుటి : 11 | సంచిక : 80 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

## ఆరోగ్య రంగంలో సంస్కరణలు.. చంద్రబాబు విజన్ ఇదే



అమరావతి, ఏప్రిల్ 7: అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం మీడియాతో సీఎం.. ఏపీలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఏపీలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. **100 పడకల ఆస్పత్రి:** ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడంలేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో 100 - 300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీస్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సీఎం అన్నారు. **ఆ జిల్లాలో వ్యాధుల తక్కువ:** ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు. 8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లు ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అని అన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని.. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటున్నార అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఏపీలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు. **ఆ మూడు కంట్రోల్ చేస్తేనే:** టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు. నలుగురు ఉన్న ఫ్యామిలీ 600 మిల్లీ గ్రాములు సాల్ట్.. 3 కిలోల పంచదార వాడాల్సి ఉంటుందన్నారు. రోజుకు ఆరు, ఏడు సార్లు స్మాల్ మీల్ ప్రాక్టీస్ బావుంటుందన్నారు. స్వీడన్‌లో 25% తక్కువ ఉప్పు వేస్తే హార్ట్ఎటాక్స్ 40% తగ్గుతోందని తెలిపారు. క్యాన్సర్ విషయంలో స్క్రూల్ స్టేజ్‌లో 90% కవర్ చేశారన్నారు. సాల్ట్, షుగర్, ఆయిల్ కంట్రోల్ చేస్తే మంచిదన్నారు. రోజుకు అరగంట వాకింగ్ చేయాలని సూచించారు. ఇటీవలే ఏఐతో కూడిన న్యూట్రిషనల్ యాప్ తయారు చేశామని.. యాప్‌కు స్కోచ్ అవార్డు కూడా వచ్చిందని తలెపారు. ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారన్నారు. మంచి అలవాట్లతో లైఫ్ హ్యాపీపొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్ దూరంగా ఉంటే మంచిదన్నారు. మిల్లెట్స్, బ్రౌన్ రైస్ ఎక్కువగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పంజాబ్ క్యాన్సర్ క్యాపిటల్ అయిందని.. దీని కౌంటర్ కోసం నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. ఫుడ్ యాజ్ ఏ మెడిసిన్.. కిచెన్ యాజ్ ఏ ఫార్మసీ అని.. దీని వల్ల ప్రభుత్వ బడ్జెట్ కూడా తగ్గుతుందన్నారు.

## కుక్క దాడిలో మృతి చెందిన బాలుడు

**కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం**

**వీధి కుక్కల సంతతి పెరగకుండా పకడ్బందీగా స్టెరిలైజేషన్**

**ముందు జాగ్రత్త చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**

అమరావతి,ఏప్రిల్ 7: గుంటూరు నగరంలో వీధి కుక్క దాడిలో మృతి చెందిన నాలుగేళ్ల బాలుడు కె ఐజక్ కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ. 5 లక్షల పరిహారం ప్రకటించారు. సీఎం ఆదేశాలతో బాలుడి కుటుంబానికి సోమవారం పరిహారం అందించారు. బాలుడి కుటుంబానికి ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వీధి కుక్కల సంతాన నియంత్రణ కోసం 4 నెలల్లో స్టెరిలైజేషన్ పక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల వీధి కుక్కలు ఉండగా, అందులో 2.03 లక్షల కుక్కలకు స్టెరిలైజేషన్ పూర్తయిందని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా అదుపు చేసేందుకు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీని తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. గుంటూరు తరహా ఘటనలు మళ్లీ తలెత్తకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## అప్పుడు చెప్పా.. ఇప్పుడు సాకారం



అల్లూరి జిల్లా, ఏప్రిల్ 7: జిల్లా పర్యటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బిజీబిజీగా గడిపారు. అరకులోయలో అడవి తల్లి బాట కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో భాగంగా అల్లూరి జిల్లా డుంబ్రిగూడా మండలం పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామంలో జన్మన్ పథకం కింద మంజూరైన రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. మూడు నెలలు క్రితం చెప్పానని.. ఈరోజు కల సాకారమైందని అన్నారు. డోలీ మోత తప్పాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ఇక్కడ పర్యాటకం అభివృద్ధి అవ్వాలని ఆకాంక్షించారు. వైసీపీ హయాంలో మొత్తం 90 కిలోమీటర్లు రోడ్లు వేస్తే.. కూటమి 8 నెలల్లో 1069 కిలోమీటర్లు రోడ్లు వేశామని.. ఇది కూటమి ప్రభుత్వానికి వైసీపీకి మధ్య ఉన్న తేడా అని చెప్పుకొచ్చారు. కూటమికి ఓట్లు వెయ్యక పోయినా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రం మొత్తం 3700 గ్రామాలు ఉంటే ఇంకా 1177 ఆవాసాలకు రోడ్లు వేయాలన్నారు. మొత్తం రూ.1005 కోట్లు కేటాయించారని తెలిపారు. డబ్బులను చాలా జాగ్రత్తగా ఖర్చు చేస్తున్నామని అన్నారు. పెదపాడులో 12 సమస్యలు దృష్టికి తెచ్చారని.. వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతంలో గంజాయి వ్యసనంకు లోను కాకూడదని మనవి చేశారు. యువత గంజాయి సాగు చేయొద్దని... పర్యాటక ప్రాంతంలో అనేక అవకాశాలు చేజెక్కించుకోవాలని సూచించారు. రోడ్లు అభివృద్ధి చేశాకా... అంబులెన్సు గిరిజన మారుమూల ప్రాంతాలకు వెళ్తున్నాయన్నారు. గిరిజనుల కష్టంలో అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని వెల్లడించారు. దేశం మొత్తం పర్యాటకులను ఆకర్షించే అరకు పర్యాటక అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, మంత్రి దుర్గేష్‌లతోమాట్లాడతానని అన్నారు. 15 ఏళ్ళ పాటు కూటమి పాలన ఈ రాష్ట్రంలో కొనసాగాలన్నారు. రాష్ట్రానికి మేలు చేసేలా చంద్రబాబు ఆలోచనలు చేస్తారని తెలిపారు. ప్రజల్లో తిరిగి తాము కష్టాలను తెలుసుకుంటున్నామని.. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి అవ్వాలని.. అదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాగా.. జన్మన్ పథకం కింద అల్లూరి ఏజెన్సీకి 167 రోడ్లు మంజూరయ్యాయి. పెదపాడు గ్రామంలో గడ్డపార పట్టి భూమి పూజ చేశారు పవన్ కళ్యాణ్. ఈ సందర్భంగా పెదపాడు గ్రామస్తులతో సుమారు రెండు గంటల పాటు పవన్ సమావేశమయ్యారు. ఆపై అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు కిట్లను పంపిణీ చేశారు. గ్రామంలోని చిన్నారులకు తనతో తెచ్చిన స్వీట్ బాక్సులను పంచిపెట్టారు ఉపముఖ్యమంత్రి. గ్రామస్తులతో ముఖాముఖిలో గ్రామస్తులు అడిగిన 12 సమస్యలను ఆరు నెలల్లోపు పరిష్కరించాలని కలెక్టర్ దినేష్ కుమార్‌కు డిప్యూటీ సీఎం సూచించారు. ఇదేకాక మీ గ్రామానికి మరింత సదుపాయాలను సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు.

## సారీ గయ్స్..హెల్ప్ చేయలేకపోతున్నా: మంత్రి లోకేశ్

అమరావతి, ఏప్రిల్ 07: రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్ నియంత్రణకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో నేరాల నియంత్రణపై సైతం దృష్టి సారించింది. అందులోభాగంగా డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణకు పోలీసులు పటిష్టమైన చర్యలు చేపడుతున్నారు. ఇక ఉమ్మడి కృష్ణా జిల్లా పోలీసులు డ్రోన్ కెమెరాలతో నేరాల నియంత్రణకు తగు చర్యలు తీసుకొంటున్నారు. అందుకు సంబంధించిన వీడియో ను జిల్లా పోలీస్ అధికారులు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌ను ఐటీ, పరిశ్రమలు, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ రీ పోస్ట్ చేస్తూ.. ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఇటీవల గుడివాడ పరిధిలోని ఓ ఇంజనీరింగ్ కళాశాల వెనుక మద్యం సేవిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు డ్రోన్ ద్వారా గుర్తించారు. బహిరంగ ప్రదేశంలో



మద్యం సేవిస్తున్నారంటూ వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేశారు. యువకులు మద్యం తాగుతోన్న డ్రోన్ దృశ్యాలకు సంబంధించిన వీడియోకి ఓ టాలీవుడ్ చిత్రంలోని బ్యాగ్రౌండ్ మ్యూజిక్ జోడించి ఎక్స్ ఖాతాలో పోలీసులు పోస్ట్ చేశారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. రీ పోస్ట్ చేశారు. సారీ గయ్స్.. నేను మీకు ఎలాంటి హెల్ప్ చేయలేకపోతున్నా. ఎందుకంటే ఏపీ పోలీసులు వారి విధులు నిర్వర్తిస్తున్నారంటూ మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ ఖాతా వేదికగా రీ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక మద్యం తాగుతోన్న యువకుల వీడియోపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. అలాగే నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జే బ్రాండ్ మద్యం విక్రయాలు, డ్రగ్స్ అడ్డు ఆపు లేకుండా విచ్చలవిడిగా విక్రయించేవారు. ఈ కారణంగా నాటి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు సైతం వెల్లువెత్తాయి. అయితే 2024 మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిలోని పార్టీలకు ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం గత ప్రభుత్వ హయాంలోని మద్యం బ్రాండ్లను నిలిపివేశారు. అలాగే డ్రగ్స్ సరఫరా, గంజాయి సాగుపై ఉక్కు పాదం మోపారు. అవి ఎక్కడైనా సరఫరా అవుతూ.. పట్టుబడితే మాత్రం వారిపై ప్రభుత్వం పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తున్న విషయం విధితమే.

## నర్సింగ్ విద్యాసంస్థలను ప్రక్షాళన చేయాలి

**అవినీతి, అక్రమాలపై దృష్టి సారించాలి**

**హెచ్.పి.సి ఛైర్మన్‌కు మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచ**

అమరావతి,ఏప్రిల్ 7: రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణను నియమాలకనుగుణంగా పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఆరోగ్య శాఖామంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ విషయాలను పర్యవేక్షించే హైపవర్ కమిటీ కొత్త చైర్మన్, మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావుకు మంత్రి ఈ మేరకు సూచించారు. నూతన చైర్మన్ గాబాధ్యతలు స్వీకరించిన జస్టిస్ దుర్గాప్రసాదరావు సోమవారం నాడు మంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలను చర్చించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ విషయాల్లో పలు లోపాలు తమ దృష్టికొచ్చాయని మంత్రి వివరించారు. పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలొచ్చాయని, వాటికి అడ్డుకట్ట వేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో దాదాపు 560 విద్యా సంస్థల్లో,ఏడాదికి 30,000 మంది నర్సులు ఉత్తీర్ణులవుతున్నారని, వీరిలో 133 సంస్థలు అనగా మొత్తంలో దాదాపు 25 శాతం 2019-2024 కాలంలో ఏర్పాటయ్యాయని మంత్రి వెల్లడించారు. ఉల్లంఘించి పేరెంట్ హాస్పిటల్ లేకుండానే 28 సంస్థల స్థాపనకు అనుమతించారని, దీని పరిణమాల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు.

## తరచు బీహార్‌కు రాహుల్... వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు

పాట్నా: కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి బీహార్ )లో పర్యటించారు. గత మూడు నెలల్లో ఆయన బీహార్‌లో పర్యటించడం ఇది మూడోసారి. ఈ ఏడాది అక్టోబర్-నవంబర్‌లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగనుండటంతో ఎన్డీయే కూటమిని గద్దెదింపాలనే వ్యూహంతోనే కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోందని తెలుస్తోంది. ఇందులో భాగంగానే బెగుసరాయ్ జిల్లాలో కాంగ్రెస్ నిర్వహించిన 'పలాయన్ రోకో, నౌకరీ దో' పాదయాత్రలో రాహుల్ గాంధీ సోమవారంనాడు పాల్గొన్నారు. ఈ పాదయాత్రకు ఎన్ఎస్‌యూఐ జాతీయ ఇన్‌చార్జి కన్హయ్య కుమార్ నేతృత్వం వహించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీతో కలిసి పనిచేయనున్నట్టు కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రకటించింది. బీహార్‌లో అదనపు సీట్లు దక్కించుకునే అవకాశంపై కాంగ్రెస్ ఎలాంటి స్పష్టత ఇవ్వనప్పటికీ ఆ పార్టీ నేతలు మాత్రం ఎన్నికల్లో తమ పార్టీ



'ఏ' టీమ్‌గా ఉండబోతోందని, బీ టీమ్‌గా కాదని చెబుతున్నారు. ఆ క్రమంలో బీహార్‌లో మరిన్ని సీట్లు రాబట్టుకోవడమే కాంగ్రెస్ పార్టీ తాజా వ్యూహంగా చెబుతున్నారు. బీహార్‌లో ఎంప్లాయిమెంట్ ఎజెండాకు మద్దతుగా తాను యాత్రలో పాల్గొంటున్నట్టు రాహుల్ గాంధీ ప్రకటించడం కూడా ఇందులో భాగంగానే అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల్లో ఆర్జేడీ పొత్తుతో కాంగ్రెస్ 70 సీట్లలో పోటీ చేసినప్పటికీ 19 సీట్లు మాత్రమే దక్కించుకుంది. బెగుసరాయ్‌లో పర్యటన సందర్భంగా రాహుల్ గాంధీ సోమవారం ఒక వీడియో సందేశంలో "బీహార్ యువస్నేహితులారా, నేను ఏప్రిల్ 7న బెగుసరాయ్ వస్తున్నాను. పలాయన్ రోకో, నౌకరీ దో యాత్రలో మీతో కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉన్నాను" అని పేర్కొన్నారు. బీహార్ ప్రజల సెంటిమెంట్లు, ఇబ్బందులు, పోరాటం యావత్ ప్రపంచం చూడాలని, యువకులంతా తెల్లటి టీ-షర్ట్‌తో పాదయాత్రలో పాల్గొని బలంగా తమ గొంతు వినిపించాలని, సమస్యలపై ప్రశ్నించాలని అన్నారు.

## 11న ఒంటిమిట్టలో కళ్యాణోత్సవం

**హాజరుకానున్న సిఎం చంద్రబాబు**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం**

కడప,ఏప్రిల్ 7: ఒంటిమిట్ట కోదండ రామస్వామి బ్రహ్మోత్స వాల్లో ఈనెల 11న జరిగే కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు ఒంటిమిట్టలో పర్యటించారు... కడప జిల్లాఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సోమవారం సందర్శించారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో మంత్రుల బృందం రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్సీ బి.రాంగోపాల్ రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్ లు పాల్గొన్నారు. వీరికి అర్చకులు టీ-టీ-డీ అధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికినారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంటి మిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లు-, ఆలయం వద్ద ఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించి పరిశీలించారు. దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.. దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదిక చేరుకుని అనంతరం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి.. కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశర చేసి సలహాలు, సూచనలు ఇచ్చినారు..

# సంపాదకీయం

మంగళవారం 08-04-2025

## ట్రంప్ దూకుడుకు కళ్లెం పడేనా

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వానికి వ్యతిరేకంగా అమెరికావ్యాప్తంగా నిరసనలు భగ్గుమన్నాయి. మొత్తం 50 రాష్ట్రాల్లోని అనేక ప్రధాన నగరాల్లో ప్రజలు భారీ సంఖ్యలో ఉద్యమించారు. 'హ్యాండ్స్ ఆఫ్' పేరుతో ర్యాలీలు నిర్వహించి, ట్రంప్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతిపక్షానికి ఇది అతిపెద్ద నిరసన ప్రదర్శనగా మారింది. టారీఫ్ పేరుతో ప్రపంచ దేశాలను ట్రంప్ భయపెడుతున్న విషయం తెలిసిందే. అయితే, ట్రంప్ చర్యల వల్ల అమెరికాకి కూడా భారీ నష్టం వాటిల్లుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారుకునే ప్రమాదం కనిపిస్తోంది. ఇందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్జీబీటీక్యూ మద్దతుదారులు, అనుభవజ్ఞులు, ఎన్నికల సంస్కరణ కార్యకర్తలు సహా 150కి పైగా సంస్థల మద్దతుతో మొత్తం 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో ఈ హ్యాండ్స్ ఆఫ్ ర్యాలీలు జరిగాయి. అనేక చోట్ల ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. కాగా నిరసనకారులు శాంతియుత ఆందోళనలు చేపట్టడంతో ఎలాంటి అరెస్టు జరగలేదు. ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు, వలసలు, ఆర్థిక వ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై డొనాల్డ్ ట్రంప్, బిలియనీర్ ఎలాన్ మస్క్ను విమర్శించడానికి నేషనల్ మాల్ అండ్ మిడ్టౌన్ మానహట్టన్ నుంచి బోస్టన్ కామన్, వివిధ రాష్ట్ర క్యాపిటల్స్ వరకు వేలాది మంది నిరసనకారులు అమెరికా అంతటా గుమిగూడారు. సియాటెల్లో నగరంలోని ప్రఖ్యాత స్పేస్ నీడిల్ సమీపంలో నిరసనకారులు "నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడండి" అనే నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ట్రంప్ సలహాదారు, టెస్లా, స్పేస్ఎక్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ కొత్తగా ఏర్పాటైన డిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డీఓజీ) చీఫ్గా ప్రభుత్వ ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు. తన పని పన్ను చెల్లింపుదారులకు కోట్లాది రూపాయలు ఆదా చేస్తోందని ఆయన పేర్కొన్నారు. కానీ ఆయన చర్యలతో చాలా మంది ఉద్యోగాలు కోల్పోయారు. ఇది చర్చకు దారితీసింది. నేషనల్ మాల్ ర్యాలీలో హ్యూమన్ రైట్స్ క్యాంపెయిన్ అధ్యక్షుడు కెల్లీ రాబిన్సన్ ఎల్జీబీటీక్యూ కమ్యూనిటీ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును విమర్శించారు. కాంగ్రెస్కు చెందిన పలువురు డెమొక్రటిక్ సభ్యులు కూడా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.''మనం చూస్తున్న దాడులు కేవలం రాజకీయమైనవి కావు – అవి వ్యక్తిగతమైనవి. వారు మా పుస్తకాలను నిషేధించడానికి, హెచ్ఐవి నివారణ నిధులను తగ్గించడానికి, మా వైద్యులు, మా ఉపాధ్యాయులు, మా కుటుంబాలు, మా జీవితాలను నేరపూరితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు,'' అని కెల్లీ రాబిన్సన్ అన్నారు. లో నిరసనకారులు "ప్రజాస్వామ్యాన్ని నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)", "సామాజిక భద్రత నుంచి చేతులు తీయండి (హ్యాండ్స్ ఆఫ్)," వంటి బోర్డులను ప్రదర్శించారు. కొలంబస్లోని స్టేట్ హౌస్లో గుమిగూడిన వందలాది మందిలో ఒహాయోలోని డెలావేర్ కౌంటీకి చెందిన 66 ఏళ్ల రిటైర్డ్ రోజర్ బ్రూమ్ కూడా ఉన్నాడు. తాను ఒకప్పుడు రీగన్ రిపబ్లికన్గా గుర్తింపు తెచ్చుకున్నానని, కానీ ఆ తర్వాత ట్రంప్ పట్ల విరక్తి చెందానని చెప్పారు."ఆయన ఈ దేశాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది కేవలం ఫిర్యాదుల పరిపాలన మాత్రమే,'' అని బ్రూమ్ అన్నారు. న్యూయార్క్ పెయింటర్ షైనా కెస్నర్ (43) మాన్హాటన్ నడిబొడ్డున కవాతు చేస్తున్న ఒక గుంపులో చేరి నిరసన తెలిపారు. "నేను చాలా కోపంగా ఉన్నాను. తెల్లజాతి రేపిస్టుల గుంపు మన దేశాన్ని శాసిస్తోంది. అది సరైనది కాదు,'' అని అన్నారు. ఫ్లోరిడాలోని జూపిటర్లో జరుగుతున్న సీనియర్ క్లబ్ ఛాంపియన్షిప్లో డొనాల్డ్ ట్రంప్ పాల్గొనగా పామ్ బీచ్ గార్డెన్స్లో వందలాది మంది నిరసనకారులు గుమిగూడి నిరసనలు తెలిపారు. అధ్యక్షుడు ట్రంప్ వైఖరి స్పష్టంగా ఉంది: అర్హులైన లబ్ధిదారులకు సామాజిక భద్రత, మెడికేర్ను ఆయన ఎల్లప్పుడూ పరిరక్షిస్తారు. ఇంతలో, డెమొక్రాట్ల వైఖరి అక్రమ విదేశీయులకు సామాజిక భద్రత, మెడికేర్ ప్రయోజనాలను ఇస్తోంది. ఇది ఈ కార్యక్రమాలను దివాళా తీస్తుంది. అమెరికన్ సీనియర్లను అణచివేస్తుంది," అని వైట్ హౌస్ చెప్పుకొచ్చింది. మరో వైపు ట్రంప్ టారిఫ్ల మోతకు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. మరోవైపు అమెరికాలోనూ ఆర్థిక మాంద్యం ఏర్పడే అవకాశం ఉందని ఆదేశ ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. టారిఫ్ ప్రభావంతో ఇరాన్ కరెన్సీ, ఇరానియన్ రియాల్ , మళ్లీ భారీ పతనాన్ని చవిచూసింది. ఒక అమెరికన్ డాలర్తో పోలిస్తే రియాల్ విలువ 10,43,000కి చేరుకుని చరిత్రలో అత్యంత కనిష్ఠ స్థాయిని తాకింది. ఈ సంక్షోభం నేపథ్యంలో రానున్న రోజుల్లో దీని విలువ ఎంతమేరకు తగ్గుతుందన్నది అనిశ్చితంగా మారింది. టెహ్రాన్లోని ఫెర్దౌసీ వీధి, దేశంలో కరెన్సీ మారక కేంద్రంగా ఉన్నప్పటికీ, అనేక మంది వ్యాపారులు నగదు బదిలీ వ్యాపారాన్ని నిలిపివేశారు. రియాల్ పతనం వల్ల ఇరాన్లో ద్రవ్యోల్బణం 40% దాటింది. ఆహార ధరలు కొన్ని సందర్భాల్లో 100% వరకు పెరిగాయి. సామాన్య ప్రజలు తమ ఆదాయాన్ని డాలర్లు, బంగారం వంటి సురక్షిత ఆస్తుల్లోకి మార్చడం వల్ల రియాల్పై ఒత్తిడి మరింత పెరుగుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేయకపోతే, ఈ సంక్షోభం తీవ్రతరమై ఆర్థిక స్థిరత్వం మరింత దెబ్బతింటుంది. ప్రస్తుతం ఇరాన్ ప్రభుత్వం ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కొత్త వ్యూహాలను రూపొందించాల్సిన అవసరం ఉంది, లేకపోతే రాబోయే రోజుల్లో పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉంది.

# వక్ఫ్ బిల్లు.. జేడీయూకు షాక్ తప్పదా

పాట్నా, ఏప్రిల్ 7, ఎన్డీఏలోవక్ఫ్ బిల్లు సెగలు పుట్టిస్తోంది. పంతం పట్టి బిజెపి పార్లమెంటులో ఈ బిల్లును ఆమోదించుకుంది. కానీ దానికి అనుకూలంగా ఓటు వేసిన పార్టీలు ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నాయి. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్నారు. గత రెండు రోజులుగా ఈ రాజీనామాల పర్వం కొనసాగుతోంది. దీంతో జేడీయులో బలమైన చర్చ నడుస్తోంది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న తరుణంలో జెడియుకు ఇది గట్టి దెబ్బ. ఈ విషయంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ సైతం పునరాలోచనలో పడినట్లు సమాచారం. ఎన్డీఏ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం టిడిపి , జెడియు. ఈసారి మిత్రుల సహకారం లేకుండానే కేంద్రంలో అధికారంలోకి వస్తామని బిజెపి అగ్ర నేతలు భావించారు. కానీ ఎన్నికల ఫలితాల్లో సీన్ మారింది. మెజారిటీ మార్కుకు 40 ఎంపీ స్థానాల దూరంలో ఎన్డీఏ నిలిచిపోయింది. దీంతో 16 ఎంపీ సీట్లు తెచ్చుకున్న తెలుగుదేశం, 12 ఎంపీ సీట్లు గెలిచిన జేడీయు మద్దతు కీలకంగా మారింది. ఈ రెండు పార్టీలు మద్దతు తెలపడంతో ఎన్డీఏ అధికారం లోకి రాగలిగింది. ఎన్డీఏ కీలక భాగస్వాములుగా ఉన్న ఈ రెండు పార్టీలు.. తాజాగా వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలపాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. అయితే ఇది ఈ రెండు పార్టీలకు రాజకీయంగా నష్టం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏపీ కంటే బీహార్లో ముస్లింల జనాభా అధికం. అయితే ఈ బిల్లు విషయంలో మద్దతు తెలపవద్దని నితీష్ కుమార్ తో పాటు చంద్రబాబుపై ముస్లింలు ఒత్తిడి చేశారు. కానీ వారిద్దరూ వినలేదు. అందుకే రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు ముఖం చాటేశారు. బీహార్ లో అయితే బాహటంగానే వ్యతిరేకించగా.. ఏపీలో మాత్రం కొంతవరకు హాజరయ్యారు. అయితే ఈ బిల్లు ఆమోదం పొందడంతో ఇప్పుడు బీహార్లో జెడియుకు నేతలు గుడ్ బై చెబుతున్నారు. ఆ పార్టీ సీనియర్ నేతలు రాజునయ్యర్, తబరేజ్ సిద్ధికి ఆలిగ్, మహమ్మద్ షానవాజ్ మాలిక్, మహమ్మద్ ఖాసిం అన్సారీలు ఇప్పటికే పార్టీకి గుడ్ బై చెప్పారు. ఈరోజు మరో సీనియర్ నేత నదీమ్ అక్తరు సైతం రాజీనామా ప్రకటించారు. వరుసగా ఐదుగురు సీనియర్లు జెడియుకు గుడ్ బై చెప్పడంతో మైనారిటీల బలం తగ్గినట్లు అయింది. బీహార్లో ముస్లిం మైనారిటీ నేతలు పెద్ద ఎత్తున జేడీయుకు గుడ్ బై చెబుతున్న తరుణంలో అందరి దృష్టి ఏపీపైపడింది. ఈ బిల్లునకు టిడిపి సైతం మద్దతు ప్రకటించింది. దీంతో ఆ పార్టీకి సైతం మైనారిటీలు దూరమయ్యే అవకాశం ఉంది. బీహార్ తో పోల్చుకుంటే ఏపీలో ముస్లింల సంఖ్య తక్కువ. తెలుగుదేశం పార్టీలో సైతం ముస్లిం నేతలు అంతంత మాత్రం. అందుకే ఆ స్థాయి ప్రభావం ఇక్కడ ఉండదని తెలుస్తోంది. అయితే మొన్నటి ఎన్నికల్లో టిడిపి కూటమికి మద్దతు తెలిపారు ముస్లింలు. అటువంటి వారంతా వచ్చే ఎన్నికల నాటికి దూరమయ్యే అవకాశం ఉందని వైసీపీ అంచనా వేస్తోంది. అయితే ఈ బిల్లును సవరించడంతో ముస్లింలకు అధిక ప్రయోజనమని.. తమ సూచన మేరకు ఈ బిల్లులో చాలావరకు సవరణలు తీసుకొచ్చారని టిడిపి చెబుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# కోట్ల ఆస్తిని వదిలేసి.. సన్యాసం

గాంధీనగర్ ఏప్రిల్ 7, గుజరాత్ లోని నగరానికి చెందిన జైన్ బ్లాక్కు చెందిన నరేంద్ర గాంధీ, సంగీత గాంధీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారిలో, ఇప్పుడు 26 ఏళ్ల కుమార్తె నికితా విలాసవంతమైన జీవితాన్ని వదులుకుని సన్యాసం స్వీకరించాలని నిర్ణయించుకుంది. నరేంద్ర గాంధీ ఒక కోటీశ్వరుడు. గొప్ప ధనవంతుడు. అయితే, ఇప్పుడు బిలియనీర్ కుమార్తె నికితా సిరి తన సంపదను వదులుకుంది. నికిత గత ఏడు సంవత్సరాలుగా సన్యాసి కావాలని కోరుకుంది. ఆమె కోరిక ఇప్పుడు నెరవేరింది. నికిత సన్యాసం స్వీకరించాలని నిర్ణయించుకోవడంతో, ఆమె బంధువులు యాద్గిర్లో గొప్ప ఊరేగింపు నిర్వహించారు. వివిధ సంగీత వాయిద్యాలతో ఊరేగింపు జరిగింది, మొత్తం జైన సమాజం అందులో పాల్గొంది. నికితా ఇకపై ఎలాంటి వస్తువులను ఉపయోగించనందున ఊరేగింపు సమయంలో ప్రజలకు కొత్త దుస్తులతో సహా వివిధ వస్తువులను విరాళంగా ఇచ్చింది. ప్రమాణాలు అంగీకరించిన తర్వాత, అత్యంత కష్టతరమైన మార్గాన్ని తీసుకోవాలి. బూట్లు ధరించకూడదు, రవాణా కోసం ఎటువంటి వాహనాలను ఉపయోగించకూడదు. మీరు ఒకే చోట రెండు రోజుల కంటే ఎక్కువ ఉండకూడదుతెల్లని, శుభ్రమైన బట్టలు ధరించాలి. రోజువారీ నడక జీవితాన్ని గడపాలి. సన్యాసం స్వీకరించిన తలవెంట్రుకలను బ్లేడు ఉపయోగించకుండా చేతితోనే గుండు చేయించుకుంటారు. నికితా ఇంత కష్టతరమైన జీవితాన్ని ఎంచుకుంది. నాన్న ధనవంతుడు అయినప్పటికీ, అవన్నీ వదిలేసుకుంది. తన కుటుంబాన్ని, బంధువులను విడిచిపెట్టి సన్యాసిగా మారడం గురించి మాట్లాడిన నికిత, "గురుకులవాసికి వెళ్లడం నాకు సంతోషంగా ఉంది" అని అన్నారు. అన్నీ వదిలి వెళ్ళడం పట్ల నాకు ఎలాంటి బాధ లేదు అని, నేను చాలా సంతోషంగా ఉన్నాను" అని నికిత వెల్లడించింది. భగవంతుడు మహావీరుడు చెప్పినట్లుగా, నా ఆత్మ పరమాత్మగా మారాలని కోరుకుంటుంది, అందుకే నేను ఈ మార్గాన్ని ఎంచుకున్నాను. చాలా కాలంగా, నా తండ్రితో సహా మొత్తం కుటుంబం నాకు కారు, బైక్తో సహా నేను అడిగినవన్నీ ఇచ్చింది. కానీ, "నాకు ఇప్పుడు అందులో ఏవీ వద్దు" అని నికిత పేర్కొంది. ఏడు సంవత్సరాల క్రితం, నేను ఈ జీవితం వద్దు అని నిర్ణయించుకున్నాను. అందుకే, నేను సన్యాసి కావాలని నిర్ణయించుకున్నాను. కానీ, తల్లిదండ్రులు మొదట్లో ఒప్పుకోకపోయినా.. వారిని ఒప్పించి, 7 సంవత్సరాల తర్వాత, నేను పరమాత్మ మార్గంలో నడిచేందుకు సిద్ధం అయ్యానని చెప్పింది.

# అదిలాబాద్ ఎయిర్ పోర్టు అడుగులు

అదిలాబాద్, ఏప్రిల్ 7, విమానాశ్రయం ఏర్పాటు కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ వాసుల కలలు త్వరలోనే ఫలించబోతున్నాయి. ఆదిలాబాద్లోని రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో.. పౌరవిమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతో పాటు.. పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నట్లు ఆయన క్లారిటీ ఇచ్చారు. స్థానిక ప్రజలు, పలు పార్టీల నాయకుల నుంచి కొంతకాలంగా వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ 29 జనవరి, 2025 నాడు లేఖ రాశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు సద్వినియోగం చేసేలా చొరవ తీసుకోవాలని కోరామని అన్నారు. దీనిపై వారు రక్షణ శాఖ అధికారులతో చర్చించిన తర్వాత సానుకూల నిర్ణయాన్ని తెలియజేస్తూ నిన్న లేఖ రాశారని చెప్పుకొచ్చారు. రాజ్నాథ్ సింగ్ సానుకూల స్పందనను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందుకుగానూ ప్రధాని నరేంద్రమోదీ, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామని చెప్పారు. 'పత్తి వ్యాపారానికి, ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఆదిలాబాద్ ప్రధానమైన కేంద్రంగా ఉంది. దీంతో ఆదిలాబాద్ తో పాటుగా చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల నుంచి.. విమానాశ్రయాన్ని ఏర్పాటు చేసే విషయంలో చొరవ తీసుకోవాలని దశాబ్దాలుగా డిమాండ్ వినిపిస్తోంది. దీనిపై నేను 7 జూలై 2022, 15 ఫిబ్రవరి 2023నాడు నాటి ముఖ్యమంత్రికి లేఖలు రాశాం. ఐదేళ్లుగా ఈ విషయంపై పదే పదే నేను ప్రస్తావించాను. అయినా రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'అటు, ప్రజల డిమాండ్కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని 2021 అక్టోబర్ లో నాటి పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కూడా నాటి సీఎంకి లేఖ రాశారు. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కానీ ప్రజల డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని.. వారి నుంచి వస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకుని.. నేను రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ తో, పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడుకి లేఖలు రాయడంతో పాటుగా వ్యక్తిగతంగా కలిసి విజ్ఞప్తి చేశాను' అని చెప్పారు. వరంగల్ విమానాశ్రయానికి అనుమతులు లభించడంతో.. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన భూసేకరణను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేసి ఇస్తే.. ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు వీలవుతుంది. తద్వారా వీలైనంత త్వరగానే.. వరంగల్ ప్రజల స్వప్నం సాకారం కానుంది. గత నెలలో.. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటు, ఇందుకు సంబంధించిన పురోగతి తదితర విషయాలను నేను, రామ్మోహన్ నాయుడు సంయుక్త మీడియా సమావేశంలో వెల్లడించాం' అని కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ ? ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ పథకంలో భాగంగా.. దాదాపు 620 రూట్లలో ఇప్పటికే హైదరాబాద్కు 60 రూట్స్ (10%) ఆపరేషన్లో ఉన్నాయి. వరంగల్, ఆదిలాబాద్లో కూడా విమానాశ్రయాల సేవలు ప్రారంభిస్తే తెలంగాణకు ఉడాన్ కింద మరికొన్ని రూట్స్ అందుబాటులోకి రానున్నాయి. ఇది ప్రజల ప్రయాణంతో పాటుగా.. ఈ ప్రాంతంలో వాణిజ్యాభివృద్ధికి కూడా తోడ్పడనుంది' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దీన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా.. వివిధ కారణాలతో రక్షణ శాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి. ఇప్పుడు ఈ విమానాశ్రయాన్ని తిరిగి యాక్టివేట్ చేయడం రక్షణశాఖకు, పౌర సేవలకు ఎంతో ఉపయోగపడనుంది. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి పట్ల నరేంద్రమోదీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనం. విమానాశ్రయాల ఏర్పాటు వల్ల మన వ్యవసాయ ఉత్పత్తులు.. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను చేరుకునేందుకు మార్గం సుగమం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన ఆయా విమానాశ్రయాల ఏర్పాటుకు అవసరమైన భూమిని సేకరించడంతో పాటుగా సంపూర్ణ సహకారం అందిస్తే.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలు వీలైనంత త్వరగా ప్రజలకు సేవలందిస్తాయి' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# హెచ్సీయూ భూములు

### ప్రభుత్వ తీరును తప్పు పట్టిన ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్,కంచె గచ్చిబౌలి భూమి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరు బాగాలేదని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. గతంలో కాం గ్రెస్ ప్రభుత్వం కేటాయించిన భూములను ప్రేవేట్ వ్యక్తులకు ఎలా అమ్ముతారని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ స్టూడెంట్స్ అసోసియేషన్ , అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ , ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 400 ఎకరాల భూమి వేలం అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికియూనివర్సిటీని బుల్డోజర్లతో యుద్ధవాతావరణం నెలకొల్పారన్నారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చుకోవాలంటే అనేక మార్గాలు ఉన్నాయని... కానీ జీవవైవిధ్యాన్ని నాశనం చేసేలా ప్రకృతిని ధ్వంసం చేయడం సరికాదన్నారు.

# భారత్ లో ఎయిర్ ట్యాక్సీ...

హైదరాబాద్, ఏప్రిల్ 7, భారతదేశంలో ఎయిర్ మొబిలిటీ రంగంలో ఒక పెద్ద మార్పు రాబోతోంది. సర్లా ఏవియేషన్ అనే ఏరోస్పేస్ స్టార్టప్ కంపెనీ దేశంలోనే మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఫ్లయింగ్ టాక్సీ "శూన్య"ను 2028 నాటికి విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మొదట ఈ సేవ బెంగళూరులో ప్రారంభించబడుతుంది. ఆ తర్వాత ఢిల్లీ, ముంబై, నోయిడా, పూణే వంటి మహానగరాలకు విస్తరించబడుతుంది. ఈ సేవను భారతదేశం అంతటా 5 సంవత్సరాలలో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ సీఈఓ అడ్రియన్ ష్మిట్ తెలిపారు. ప్రత్యేక విషయం ఏమిటంటే, దీని ఒక ట్రిప్ ధర ఓలా, ఊబర్ ప్రీమియం క్యాబ్ సర్వీస్తో సమానంగా ఉంటుంది. తద్వారా ఇది సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుంది. శూన్య ఎయిర్ టాక్సీ పూర్తిగా ఎలక్ట్రిక్ ప్లాట్ఫారమ్పై అభివృద్ధి చేయబడింది. ఇది గంటకు 250 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ఎగరగలదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 160 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. అయితే, ట్రాఫిక్ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి దీనిని 25 నుండి 30 కిలోమీటర్ల దూరంలోని నగర ప్రయాణాల కోసం ఉపయోగించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టాక్సీలో ఒకేసారి ఆరుగురు ప్రయాణికులు, ఒక డ్రైవర్ ప్రయాణించవచ్చు. దీని మొత్తం లోడింగ్ సామర్థ్యం దాదాపు 680 కిలోగ్రాములు. కంపెనీ ప్రస్తుతం దీని నమూనాను ప్రదర్శించింది, అయితే ఉత్పత్తి వెర్షన్లో అనేక సాంకేతిక నవీకరణలు చూడవచ్చు. శూన్య ఎయిర్ టాక్సీని కేవలం ప్రయాణీకుల రవాణా కోసం మాత్రమే కాకుండా, అత్యవసర వైద్య సేవల కోసం కూడా అభివృద్ధి చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లోని తీవ్రమైన రోగులను ట్రాఫిక్ నుండి తప్పించి సమయానికి ఆసుపత్రికి చేర్చడానికి ఉచిత ఎయిర్ అంబులెన్స్ సేవను కూడా ప్రారంభిస్తామని కంపెనీ ప్రకటించింది. ఈ ఆవిష్కరణ భారతదేశం ఏరోస్పేస్ టెక్నాలజీ, గ్రీన్ ట్రాన్స్పోర్ట్ దిశగా ఒక విప్లవాత్మక అడుగుగా పరిగణించబడుతోంది.

# మ్యాట్రిమోనీ యప్ తో మోసం

హైదరాబాద్, ఏప్రిల్ 7, హైదరాబాద్కు చెందిన ఒక యువతి ఆన్లైన్లో పరిచయమైన వ్యక్తి చేతిలో లైంగిక వేధింపులకు, ఆర్థిక దోపిడీకి గురైంది. ఆమె ఫిర్యాదు ఆధారంగా, చిల్కల్గూడ పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితుడు, నాగోల్ నివాసి అయిన 34 ఏళ్ల కొర్రా రాజా అలియాస్ కొర్రా రాజ్ చౌహాన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మాయమాటలతో నమ్మించి బాధితురాలిని లైంగికంగా లోబరుచుకున్నట్లు నిందితుడు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. బాధితురాలు ఏప్రిల్ 1న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చిందిచిల్కలగూడ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ బి. అనుదీప్ మాట్లాడుతూ.. నిందితుడు మ్యాట్రిమోనియల్ యాప్ ద్వారా యువతిని సంప్రదించాడని, ఆమె నమ్మకాన్ని సంపాదించడానికి మూడు నెలలపాటు మాయ మాటలు చెప్పినట్లు గుర్తించారు. ఆమెతో ఎమోషనల్ బాండింగ్ ఏర్పరచుకున్న తర్వాత, పలుమార్లు ఆమెపై లైంగిక దాడి చేశాడు. తరువాత ఆమె సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించి ఆమెను బ్లాక్ మెయిల్ చేశాడు. రూ. 1.5 లక్షలు బలవంతంగా వసూలు చేసినట్లు తెలుస్తోంది. కొర్రా రాజాకు ఆల్రెడీ మ్యారేజ్ అయినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. అతను మహిళలను ట్రాప్ చేసేందుకు మ్యాట్రిమోనియల్ సైట్లలో అనేక నకిలీ ప్రొఫైల్లను సృష్టించాడని పోలీసులు చెబుతున్నారు. బాధితులను ఆర్థికంగా, మానసికంగా దోపిడీ చేసేవాడని వెల్లడించారు. విచారణలో, నిందితుడు వివాహ యాప్ల ద్వారా చాలామంది మహిళలను వేధించినట్లు అంగీకరించాడు. పోలీసులు మ్యాట్రిమోనియల్ యాప్ నుంచి చాట్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీ రుజువులు, ఇతర డిజిటల్ ఆధారాలతో సహా బలమైన ఆధారాలను సేకరించారు.

# లీగల్ ఫైట్ కు రెడీ అవుతున్న తెలంగాణ

హైదరాబాద్, ఏప్రిల్ 7, ఏపీ సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ సర్కార్ న్యాయపోరాటానికి సిద్ధమైంది. రాయలసీమ ఎత్తిపోతల, బనకచర్ల ప్రాజెక్టులపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించింది. హైదరాబాద్ లోని జలసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు ప్రధాన నదుల అనుసంధాన ప్రాజెక్టులైన గోదావరి–బనకచెర్ల లింక్ స్కీం, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఆర్ఎల్ఐఎస్)పై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టను ఆశ్రయించనుంది హైదరాబాద్ లోని జలసౌధలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఇటీవలనే ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై న్యాయనిపుణులు, నీటి పారుదల శాఖ స్టాండింగ్ కౌన్సిల్స్, అడ్వకేట్ జనరల్ తో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టు 1980 నాటి గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) అవార్డును, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని (ఏపీఆర్ఏ) నేరుగా ఉల్లంఘిస్తోందన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలైన కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరులోని 1.9 మిలియన్ల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 2020 ఆగస్టులో వైఎస్ జగన్ సర్కార్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్)ను చేపట్టింది. ఈ పథకాన్ని కూడా సవాలు చేయాలని సమావేశం తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. గోదావరి, కృష్ణా నదీ జలాల్లో తమకు రావాల్సిన న్యాయమైన వాటాను కాపాడుకుంటామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఏపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ రెండు ఇరిగేషన్ ప్రాజెక్టులు?. నీటి పంపకాల ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి అవసరాలకు తీవ్ర ముప్పుగా మారుతాయని చెప్పుకొచ్చారు. సంబంధిత రెగ్యులేటరీ అథారిటీల అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ ఏకపక్షంగా ప్రాజెక్టులను చేపడుతోందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ గేయం వందేమాతరం రచయిత బకీంచంద్ర చటర్జీ -నేడు ఆయన వర్ధంతి



స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ గేయం వందేమాతరం రచయిత బకీంచంద్ర ఛటర్జీ 26 జూన్ 1838న బెంగాల్‌లోని కంతల్‌పురాలో జన్మించారు . బెంగాల్‌లో మొదటగా బి.ఏ డిగ్రీ పొందిన వ్యక్తి ఈయనే కావడం విశేషం. తండ్రివలెనే ఈయన కూడా డిప్యూటీ కలెక్టరయ్యాడు. స్వస్థాన వేష భాషల పట్ల గౌరవాభిమానాలు కలవాడు. ఇరవై ఏళ్ళు నిండకముందే 'లలిత ఓ మానస్' అనే కవితా సంపుటి రచించాడు. దుర్గేశ్ నందిని, కపాలకుండల, మృణాళిని, దేవీ చౌధురాణి మొదలైన 15 నవలలు రాశాడు. దేశాన్ని మాతృమూర్తిగా సంబో ధిస్తూ... దేశభక్తిని ప్రబోధిస్తూ... 'వందేమాతరం' గేయం రాసిన తర్వాత దానిని 'ఆనంద్‌మఠ్' న వలలో పొందుపరిచాడు. ఈ న వల వివిధ భారతీయ భాషలలో నికి అనువదించబడడం వలన ఈ గేయం దేశవ్యాప్తంగా ప్రచా రాన్ని పొందింది. ఈ గేయాన్ని బహిరంగంగా గానం చేయటాన్ని నాటి ప్రభు త్వం నిషేధించింది. ఈయన 55 ఏళ్ళ వయస్సులో 8 ఏప్రిల్ 1894 లో కలకత్తాలో పరమపదించారు. వందేమాతరం వందేమాతరం

సుజలాం సుఫలాం మలయజ శీతలామ్  
సస్యశ్యామలాం మాతరం వందేమాతరం  
శుభ్రజ్యోత్స్న పులకిత యామినీమ్  
ఫుల్ల కుసుమిత ద్రుమదళ శోభినీమ్  
సుహాసినీం సుమధుర భాషిణీమ్  
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం  
కోటి కోటి కంఠ కలకల నివాద కరాలే  
కోటి కోటి భుజై ధృత ఖర కరవాలే  
అబలాకేనో మాం ఎతో బలే  
బహుబల ధారిణీం నమామి తారిణీం  
రిపుదల వారిణీం మాతరం వందేమాతరం  
తుమి విద్యా తుమి ధర్మ  
తుమి హృది తుమి మర్మ  
త్వంహి ప్రాణః శరీరే  
బహుతే తుమి మా శక్తి  
హృదయే తుమి మా భక్తి  
తో మారయి ప్రతిమాగడి మందిరే మందిరే వందేమాతరం  
త్వంహి దుర్గా దశ ప్రహరణధారిణీ  
కమలా కమలదళ విహారిణీ  
వాణి విద్యాదాయినీ, నమామిత్వాం, నమామి కమలాం  
అమలాం, అతులాం, సుజలాం, సుఫలాం,మాతరం వందేమాతరం  
శ్యామలాం, సరలాం, సుస్మితాం, భూషితాం  
ధరణీం, భరణీం, మాతరం వందేమాతరం  
వందేమాతరం

వందేమాతర గేయం యొక్క పూర్తి భావం

భారతమాత నీకు వందనం గల గల పారే ప్రవాహవాలతో సుభిక్షమైన పాడి పంటలతో  
మలయమారుతముల చల్లని గాలులతో, సస్యశ్యామలమైన దేశమా నీకు వందనం  
ఓ భారతమాత నీకు వందనాలు  
చల్లని వెన్నలలు కలిగిన రాత్రులతో, వికసించిన పువ్వులు పచ్చని చెట్ల శోభతో స్వచ్ఛమైన నవ్వులు మధురమైన మాటలతో మాకు సుఖములను వరములనిచ్చు మాత నీకు వందనాలు  
ఓ భారతమాత నీకు వందనాలు  
కోట్లాది గొంతుకలు నినాధములు కలిగిన, అనేక కోట్ల భుజములు కరములు కలిగిన దేవి అబలలకు బలమునిచ్చు శక్తివి, బహు శక్తులు ధరించిన మాతా , శత్రువులనుంచి మమ్ము రక్షించే మాతల్లి నీకు వందనాలు  
ఓ భారతమాత నీకు వందనాలు  
నీవే విధ్యవు నీవే ధర్మము నీవే హృదయము నీవే మర్మము మా శరీరములో ప్రాణము నీవే మాలో శక్తివి నీవే, భక్తివి నీవే మా హృదయ మందిరములో ప్రతిమవు నీవే  
ఓ భారతమాత నీకు వందనాలు  
పలు ఆయుధములు చేతపట్టిన దుర్గామాతావు నీవే , పద్మధలమునందు విహరించే లక్ష్మివి నీవే  
జ్ఞానాన్ని ప్రసాదించు శారదా మాతవు నీవే తల్లి నీకు నమస్కరించుచున్నాము  
కమలా అమలా అతులా సుజలా సుఫలా మాత నీకు వందనం  
ఓ భారతమాత నీకు వందనాలు  
శ్యామలా సరళా సుశ్మితా అలంకృతా మా భారము మోయు భారత మాత నీకు వందనము ఓ భారతమాత నీకు వందనాలు

## రైలులో లైగింక వేధింపులు

### పోలీసుల అదుపులో నిందితుడు

సికింద్రాబాద్.. కదులుతున్న రైల్లో వాష్ రూమ్ వద్ద మైనర్ బాలిక పై లైంగిక వేధింపులకు పాల్పడి వీడియోలు చిత్రీకరించిన వ్యక్తిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు రిమాండ్ కు తరలించారు.బీహార్ రాష్ట్రానికి చెందిన సంతోష్ కుమార్ అనే వ్యక్తి మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడి అత్యాచారం చేసి వీడియోలు చిత్రీకరించినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. బీహార్ కు చెందిన సంతోష్ కుమార్ బతుకుదెరువు కోసం గత రెండేళ్లుగా బేగంపేటలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వాటర్ బాయ్ గా పనిచేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. తన సోదరుడి వివాహం గత నెలలో జరగగా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాక నెల 1న దర్భంగా రైల్వే స్టేషన్ లో రక్సెల్ సికింద్రాబాద్ ఎక్స్ప్రెస్ రైల్లో హైదరాబాద్ నగరానికి బయలుదేరాడు. ఒరిస్సా కు చెందిన ఓ వ్యక్తి తన భార్య పిల్లలతో కలిసి అదే రైల్లో మరసటి రోజు ఎక్కినట్లు పోలీసులు తెలిపారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో వాష్ రూమ్ కు వెళ్లిన మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు గురిచేసిన సంతోష్ కుమార్ వాష్ రూమ్ లోనే ఆమెపైఅత్యాచారం చేసి వీడియో చిత్రీకరించాడు.

## 1857 సిపాయిల తిరుగుబాటులో ఆంగ్లేయులకు ఎదురు తిరిగిన మొదటి సిపాయి మన మంగళ్ పాండే.

### -నేడు ఆయన వర్ధంతి



భారతదేశనికి స్వేచ్ఛ, స్వాతంత్రం కావాలని కలలుకన్న మహనీయుడు అత డు. అతడి పేరు వింటేనే బ్రిటిష్ వారి గుండెలో చలి జ్వరం పుట్టించిన భారతదేశ సింహస్వప్నం. బహుశా ఈ తరం యువకులకు మంగల్ పాండే గురించి అంతగా తెలువకపోవచ్చు కానీ దేశ మొదటి స్వతంత్ర్య సంగ్రామంలో బొబ్బిలి పులిల పోరాడిన ధీరుడు. మంగల్ పాండే 19 జులై 1827న ఉత్తరప్ర దేశ్‌లోని నగ్వ గ్రామంలో దివాకర్, అభైరని పాండే లకు జన్మించాడు. 1857- 58 మధ్య కాలంలో ఉత్త ర, మధ్య భారతదేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సిపాయిల తిరుగుబాటు జరిగింది. భారత చరిత్రకా రులు ఈ తిరుగుబాటును ప్రథమ స్వతంత్ర్య సంగ్రా మంగా భావిస్తారు. దశాబ్దాలుగా భారతీయ సిపాయి లకి బ్రిటిష్ అధికారులకీ మధ్యగల జాతీయ, సాంస్కృతిక, సామాజిక వైరుధ్యాలు తిరుగుబాట్లకి దారితీశాయి. బ్రిటిష్ వారికి భారత పాలకులైన మొగలులు, పీష్వాల పట్ల నిర్లక్ష్య వైఖరి లాంటి రాజకీ య కారణాల వల్ల భారతీయులు బ్రిటిష్ పాలనను వ్యతిరేకించారు. డౌహల్సి ప్రవేశపెట్టిన రాజ్యసంక్ర మణ సిద్ధాంతం లాంటివి ప్రజాగ్రహానికి కారణమ య్యాయి. ఈనేపథ్యంలో బ్రిటిష్ వారు సిపాయిలను ఇబ్బందులకు గురిచేశారు. దాని ఫలితంగా 1857 మార్చ్ నెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన సైనికుడు మంగల్ పాండే బ్రిటిష్ సార్జెంట్ మీద దాడిచేసి, అతని సహాయకుడిని గాయపరచాడు. దానికి సార్జెంట్.. మంగల్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి పాండేను బంధించాలని జమిందార్‌ను ఆజ్ఞాపించాడు. అతను కూడా జమిం దార్ ఆజ్ఞను తిరస్కరించాడం ద్వారా సిపాయిల తిరుగుబాటు మొదలైంది. బ్రిటిష్ వారిని భారత సిపాయిలు ఊచకోత కోశారు. దీంతో మంగల్ పాండేను, జమిందార్‌ను బ్రిటిష్ ప్రభుత్వం పట్టుకొని ఏప్రిల్ 8న ఉరితీసింది. పాండే స్ఫూర్తితో మధ్య భారతదేశంలో ఝాన్సీరాణి, నానాసాహెబ్ లాంటి ధీరులు కూడా స్వతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. పాండేకు గౌరవార్ధం అప్పటి ప్రభుత్వం 1984లో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది.

## సంక్షేమ పథకాలకు..నిధులు ఎలా

హైదరాబాద్, ఏప్రిల్ 7, రేవంత్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. వాటిల్లో ముఖ్యంగా రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. వీటి అమలు కోసం భారీగా నిధులు కావాలి. దీంతో ఆర్థిక శాఖ అధికారులు నిధుల సేకరణపై ఫోకస్ పెట్టారు.తెలంగాణ ప్రభుత్వం రెండు సంక్షేమ పథకాలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుంది. వీటి అమలు కోసం మూడు నెలల్లో దాదాపు రూ.15 వేల కోట్లు అవసరం అని తెలుస్తోంది. ఆ నిధుల సమీకరణకు ప్రత్యామ్నాయ వనరులు, రుణాలపై ఆర్థిక శాఖ ఫోకస్ పెట్టింది. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని.. ఈ ఆర్థిక సంవత్సరం నుంచే అమలు చేయనున్నారు.రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా.. ఇప్పుడు నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అర్హులను ఎంపిక చేసి.. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్థిక సాయం మంజూరు పత్రాలను పంపిణీ చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ పథకానికి రూ.6 వేల కోట్లు ఇస్తామని స్పష్టం చేసింది. జూన్ 2 నాటికి ఈ పథకం కోసం రూ.6 వేల కోట్లు నిధులు కావాలి.ఇక జూన్ నుంచే ఖరీఫ్ పంటల సాగు సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. రైతు భరోసాకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండు పంటలకు కలిపి.. రూ.18 వేల కోట్లను బడ్జెట్‌లో కేటాయించారు. వీటిలో రూ.9 వేల కోట్లను ఖరీఫ్ సాగుకు పెట్టుబడి కింద వ్యవసాయ శాఖకు విడుదల చేయాలి.ఈ రెండు పథకాల అమలు కోసం జూన్ నాటికి రూ.15 వేల కోట్లను ఆర్థిక శాఖ సిద్ధం చేయాల్సి ఉంది. దీంతో అధికారులు నిధుల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇతర శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కూడా మరిన్ని నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెల ఒకటిన ప్రారంభం కాగా.. ఈ నెల 8న బాండ్ల విక్రయం ద్వారా రూ.2 వేల కోట్ల నూతన రుణాల సేకరణకు ఆర్థికశాఖ ప్రయత్నాలు చేస్తోంది.మరోవైపు రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో.. ప్రభుత్వం ఈ ఏడాది ఇంధన శాఖకు బడ్జెట్‌లో రూ.21 వేల కోట్లు కేటాయించింది. వీటి నుంచి విద్యుత్ సంస్థలకు రాబోయే మూడు నెలల్లో రూ.5 వేల కోట్ల వరకు విడుదల చేయాల్సి ఉంటుంది. యువ వికాసం, రైతుభరోసా, విద్యుత్ రాయితీ నిధులు తప్పనిసరిగా విడుదల చేయాల్సినవే. అందుకే వాటికే ప్రాధాన్యమిస్తూ సమీకరిస్తున్నట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వ భూముల విక్రయాల ద్వారా నిధులు సమీకరించవచ్చని తొలుత భావించారు. కానీ ప్రస్తుతం అది సాధ్యం కాదని తెలుస్తోంది. దీంతో ప్రత్యామ్నాయ మార్గాలపై ప్రభుత్వం ఫోకస్ పెడుతోంది. కొత్త రుణాల సేకరణపైనే ఎక్కువగా ఆశలు పెట్టుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం పన్నుల ద్వారా వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, పింఛన్లు, పాత రుణాలపై వడ్డీలు, అసలు కిస్తీల చెల్లింపులకే సరిపోతోందని తెలుస్తోంది.ప్రభుత్వం ప్రాధ్యాన్యత ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఇవ్వాల్సిన నిధులను.. ఇతర మార్గాల ద్వారా సమీకరించక తప్పదని అధికారులు చెబుతున్నారు. అమలు చేయాల్సిన తేదీలు దగ్గరపడుతున్న నేపథ్యంలో.. అధికారులు కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## కమలదళంలో కోల్డ్ వార్

హైదరాబాద్, ఏప్రిల్ 7,“రాజాసింగ్‌కు ఎవరూ సాటిలేరు.. ఆయన హిందూ ధర్మానికి ఆదర్శం. సర్వం హిందూ ధర్మం కావాలన్నదే రాజాసింగ్ లక్ష్యం”. ఈ మాటలు అన్నది మరెవరో కాదు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్. సడెన్‌గా బండి అంతలా రాజాసింగ్‌ను ఎందుకు పొగడాల్సి వచ్చింది? హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ముందు.. శ్రీరామనవమి శోభాయాత్రకు ముందు.. రాజాసింగ్‌ను బండి సంజయ్ ఎందుకు ఆకాశానికి ఎత్తారు? ఏదైనా వ్యూహం దాగుందా? మరెవరిపైనైనా మైండ్ గేమ్ ఆడారా? అనే చర్చ నడుస్తోంది.ఈమధ్య గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రెచ్చిపోతున్నారు. కిషన్‌రెడ్డి టార్గెట్‌గా తూటాల్లాంటి మాటలు వదులుతున్నారు. బీజేపీ పెద్ద లీడర్ ఓ మేకప్‌మేన్ అని.. అతని టేబుల్ సాఫ్ చేసే వాళ్లకే పదవులు ఇస్తున్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. గౌతమ్‌రావును ఎమ్మెల్సీ కేండిడేట్‌గా ఎంపిక చేయడంపై రాజాసింగ్ కస్సుమన్నారు. అన్నిపదవులు మీవాళ్లకేనా? బీజేపీలో సీనియర్లు, కార్యకర్తలు లేరా? అంటూ కిషన్‌రెడ్డిపై డైరెక్ట్ అటాక్ చేశారు. ఇక, స్టేట్ బీజేపీ అధ్యక్షుడి ఎంపికపైనా తరుచూ కాంట్రవర్సీ కామెంట్స్ చేస్తుంటారు. ముఖ్యమంత్రులతో బ్యాక్ డోర్ పాలిటిక్స్ చేసే వారికి కాకుండా.. నిఖార్సైన కాషాయ లీడర్లకు, ప్రజల కోసం పోరాటం చేసే వారికే ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వాలంటూ రచ్చ రాజేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టడం వెనుకా.. తమ పార్టీ పెద్దలే ఉన్నారని కూడా కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ఇలా రెగ్యులర్‌గా కమలం పార్టీలో కలకలం రేపే రాజాసింగ్‌కు బండి సంజయ్ లాంటి బిగ్ లీడర్ సరిలేరు నీకెవ్వరూ అనే రేంజ్‌లో కితాబు ఇవ్వడం బీజేపీలో ఆసక్తిగా మారింది.శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం పాతబస్తీలో వేలాదిమందితో భారీ శోభయాత్ర చేపట్టారు రాజాసింగ్. ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చినా ఇవ్వకున్నా.. శోభయాత్ర విషయంలో తగ్గేదేలే అని తేల్చి చెప్పారు. శాంతిభద్రతల సమస్యంటూ పోలీసులు టెన్షన్ పడుతున్నారు. పార్టీ తరఫున రాజాసింగ్‌కు ఎలాంటి సపోర్ట్ లేకున్నా.. ఆయన తన సొంత ఇమేజ్‌తో పాతబస్తీలో మజ్లిస్ పార్టీ ముందు తొడగొట్టాలని చూస్తున్నారు. జై శ్రీరాం.. జై బీజేపీ.. జై యోగి.. జై మోదీ నినాదంతో రాజాసింగ్ ఓల్డ్ సిటీ హీరోగా నిలుస్తున్నారు. ఆయనలోని కరుడుగట్టిన హిందుత్వ భావాజాలం వల్లే.. రాజాసింగ్‌ను పార్టీ అధిష్టానం సైతం ఏమీ అనలేక పోతోంది. లేదంటేనా.. కిషన్‌రెడ్డి ఎప్పుడో తొక్కేసేవారని పార్టీ వర్గాలే అంటున్నాయి. గతంలో ముస్లింలపై ఓ కాంట్రవర్సీ కామెంట్ చేయగా.. ఆయన్ను పార్టీ నుంచి కొన్ని నెలలు సస్పెండ్ చేశారు. ఎన్నికల ముందు మళ్లీ కాషాయ టికెట్ ఇచ్చి.. పాతబస్తీలో బీజేపీకి రాజాసింగ్ మినహా మరెవరూ దిక్కులేరని చెప్పకనే చెప్పారు. అలా సోలోగా ఎదిగి.. బండి సంజయ్‌తో సో బెటర్ లీడర్ అనిపించుకునే స్థాయికి చేరారు రాజాసింగ్.బండి సంజయ్ కావాలనే రాజాసింగ్‌ను ప్రమోట్ చేస్తున్నారా? అనే డౌట్ కూడా లేకపోలేదు. తెలంగాణ బీజేపీలో తీవ్ర వర్గపోరు నడుస్తోందనేది ఓపెన్ సీక్రెట్. కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు లాంటి వాళ్లు ఓ టీమ్ అంటారు. బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, రాజాసింగ్ తదితరులు మరో వర్గంగా ముద్ర పడ్డారు. బండి సంజయ్ తరఫున రాజాసింగ్ గట్టిగా మాట్లాడుతుంటారు. అసలే ఫైర్ బ్రాండ్ లీడర్ కావడంతో ఆయన నోటికి కంట్రోల్ ఉండదు.

## కేసీఆర్ పై మరో కేసు..?

హైదరాబాద్, ఏప్రిల్ 7, కేటీఆర్ కు అత్యంత అనుచరుడు కొణతం దిలీప్ విదేశీ పర్యటనల ఖర్చు.. కొత్త సెక్రటేరియట్ నిర్మాణానికి అదనపు వ్యయం.. ఇలా చెప్పుకుంటూ పోతే బొచ్చెడు. కానీ ఏ ఒక కేసులోనూ కెసిఆర్ ను రేవంత్ రెడ్డి ఇరికించలేదు. ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయలేదు. ఏదో అనుకూల మీడియాలో గట్టి ప్రచారం తప్ప.. ఇంతవరకు ఊదు కాలింది లేదు.. పీరి లేచింది లేదు.. ఇక ఇప్పుడు తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమస్తే తెలంగాణ మీద ఫోకస్ పెట్టింది. గతంలో ఇది లక్ష్మి రాజానికి చెందింది.అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ దీనిని ఓన్ చేసుకున్నాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాజ్ న్యూస్ అప్పటి టిఆర్ఎస్ గొంతుగా ఉండేది. ఇది తెలంగాణ భవన్ కేంద్రంగానే చాలా రోజులపాటు కార్యకలాపాలు సాగించింది. అధికారంలో ఉన్నన్ని రోజులు నమస్తే తెలంగాణ, టీ న్యూస్, తెలంగాణ టుడే పేపర్లకు విపరీతంగా ప్రభుత్వ ప్రకటనలు వచ్చేవి. గత పది సంవత్సరాలలో ఈ మీడియా సంస్థలకు ప్రభుత్వం 348.43 కోట్లను ప్రకటనల రూపంలో ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పుడు ఈ విషయాన్ని విజిలెన్స్ అధికారుల బృందం ప్రాథమికంగా గుర్తించింది. దీనికి సంబంధించిన దర్యాప్తుని కూడా మొదలుపెట్టింది. ఇక ఇదే విషయంపై సమాచార శాఖ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఓపెన్ గా అయిన విమర్శలు చేశారు..” పత్రికలకు సర్క్యులేషన్.. చానల్స్ కు రేటింగ్ ఆధారంగా టారిఫ్ ఇస్తారు. గులాబీ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న సమయంలో సొంత మీడియా కోట్ చేసిన ధరకు సమాచార అధికారులు ఒకే చెప్పారని” ఇటీవల పొంగులేటి ఆరపించారు.ఇక సమాచార శాఖలో పనిచేస్తున్న విశ్రాంత అధికారులు కూడా టిఆర్ఎస్ సొంత మీడియా గా పేరుపొందిన తెలంగాణ టుడే విషయంలోనూ నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించారు. నిబంధన ప్రకారం ఒక పత్రిక 18 నెలల పాటు నిరంతరాయంగా పబ్లిష్ అవ్వాలి. ఆ తర్వాత ఇంకా గవర్నమెంట్ యాడ్స్ జారీకి ఎం ప్యానల్ లో చోటు దక్కించుకోవాలి. ఆ తర్వాతే దానికి ప్రకటనలు ఇవ్వాలి. కానీ తెలంగాణ టుడే ఏర్పాటైన మూడు నెలలకే ఆ పత్రికకు ప్రకటనలు ఇవ్వాలని ఉత్తరుడు జారీ అయ్యాయని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. అయితే ఈ ఉత్తర్వులు ఇచ్చింది ఎవరు? వాటిపై సంతకాలు చేసింది ఎవరు.. సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ పాటించకుండా మౌఖిక ఆదేశాలతోనే కథ మొదలు పెట్టారా.. అనే అంశాలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించినట్టు తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తులోనే ఇంత వ్యవహార సాగితే.. ఇక తవ్వుతుంటే ఎన్ని విషయాలు తెలుస్తాయో చూడాల్సి ఉంది. మరి దీనిపైనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గట్టిగా దృష్టి సారిస్తుందా.. కెసిఆర్ ను ఫిక్స్ చేస్తుందా.. ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి. ఒకవేళ ఈ కేసు కూడా కోల్డ్ స్టోరేజ్ లోకి వెళ్తే.. ఇకపై కేసీఆర్ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన ఏ కేసు కూడా ముందుకు వెళ్లదనే అనుకోవాలి.

## సిటిలో ఆగని డ్రగ్స్ దందా

హైదరాబాద్, ఏప్రిల్ 7,హైదరాబాద్ నగరంలో డ్రగ్స్‌కు ఏమాత్రం అడ్డుకట్ట పడడంలేదు. దాంతో.. డ్రగ్స్ చైన్ లింకులకు బ్రేకులు వేసే పనిలో పడ్డారు తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు, పోలీసులు.. డ్రగ్స్ సప్లయ్ చైన్‌లో నైజీరియన్లు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించి.. వారికి చెక్ పెట్టారు. డ్రగ్స్ విక్రయం ద్వారా వచ్చిన డబ్బును విదేశాలకు హవాలా మార్గంలో పంపిస్తున్న గ్యాంగ్కు చెందిన ముగ్గురు నైజీరియన్లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.12.5 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య వెల్లడించారు.. ఈ ముఠాపై గత మూడు నెలలకుపైగా నిఘా పెట్టినట్లు వెల్లడించారు. డ్రగ్స్ తీసుకున్నాక చెల్లింపులు జరుపుతున్నట్లు గుర్తించామని, వీటిని డెలివరీ చేసేందుకు అమ్మాయిలను ఉపయోగిస్తున్నట్లు దర్యాప్తులో తెలిసిందన్నారు.టోలీచౌకి ప్రాంతంలో డ్రగ్స్ డెలివరీ చేసిన యువతిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా.. సంచలన విషయాలు వెలుగు చూశాయన్నారు.. డ్రగ్స్ ముఠా సభ్యులు ఆ యువతికి రూ.50,000 ఇచ్చినట్లు వెల్లడించారు. వారితోనే డైరెక్ట్ డీల్ చేసి.. డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్నారు. ఈ డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయన్నారు. గత 5 సంవత్సరాలుగా డ్రగ్స్ ద్వారా నైజీరియాకు వెళ్లిన డబ్బుల వివరాలు సేకరించామని, భారత్‌తో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లై చేస్తున్నారని తెలిపారు.డ్రగ్స్ కావాలని కస్టమర్లు డబ్బులు చెల్లించే లావాదేవీల ద్వారా నిందితులను పట్టుకున్నామన్నారు. కస్టమర్లు డబ్బులు చెల్లించేందుకు 15 మంది యువతుల బ్యాంక్ ఖాతాలు ఇచ్చారని, అమెరికా యువతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు గుర్తించామని శాండిల్య తెలిపారు. 5 సంవత్సరాల్లో డ్రగ్స్ కోసం భారత్, అమెరికా, నైజీరియన్ల మధ్య కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. అమెరికా నుంచి డబ్బులు నేరుగా నైజీరియాకు వెళ్లకుండా మొదట భారత్‌కు పంపిస్తారని, ఇక్కడి నుంచి హవాలా మార్గంలో నైజీరియాకు తీసుకెళ్తారని తెలిపారు. డ్రగ్స్ మొత్తం విదేశాల్లోనే తయారు అవుతున్నాయని, మన దేశంలో చాలా తక్కువ తయారవుతున్నట్లు సందీప్ శాండిల్య వివరించారు.దేశంలోనే తొలిసారి డ్రగ్స్ విక్రయాలు, డబ్బుల పంపిణీపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీ రూపేష్ తెలిపారు. ఇండియాతో పాటు అమెరికాలోనూ నైజీరియన్లు డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారన్నారు. అయితే.. అమెరికా అధికారులకు చిక్కకుండా భారత్‌లోని అకౌంట్లకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని వెల్లడించారు. హవాలా మార్గంలో డబ్బులు ఇండియాకు డబ్బులు పంపి.. ఇక్కడి నుంచి నైజీరియాకి పేమెంట్లు చేస్తున్నట్లు గుర్తించామన్నారు



# పిఠాపురంలో కూటమి కుమ్ములాటలు

కాకినాడ, ఏప్రిల్ 7, పిఠాపురం కూటమి పార్టీల్లో ఏం జరుగుతోంది? డిప్యూటీ సీఎం పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఆ నియోజకవర్గంలో టీడీపీ పట్టు తప్పుతోందా? అక్కడ సోలో పవర్‌గా ఎదగడానికి జనసేన స్కెచ్ గీస్తోందా? అంటే పరిస్థితులు అలాగే కనిపిస్తున్నాయి.. పవన్ కోసం టీడీపీ నేత వర్మ 2024 ఎన్నికల్లో తన సీటు త్యాగం చేసారు. ఆ సమయంలోనే ఎమ్మెల్సీ సీటు పైన హామీ దక్కింది. అయితే, పది నెలలు పూర్తయినా ఎమ్మెల్సీగా అవకాశం రాలేదు. ఇక జనసేన సభలో నాగబాబు చేసిన కామెంట్స్ వర్మ మద్దతు దారులు, టీడీపీ శ్రేణులకు ఆగ్రహం తెప్పించాయి..పిఠాపురంలో వర్మకు చెక్ పెడుతున్నారా? నాగబాబు ఎమ్మెల్సీ హోదాలో పిఠాపురంలో ఎంట్రీ ఇచ్చి హడావుడి చేస్తుండటంతో టీడీపీ కేడర్‌లో ఈ సందేహం మొదలైంది. నాగబాబు పిఠాపురంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు. పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు ప్రాధాన్యత లేకుండా జనసేన నేతలు వ్యవహరిస్తున్న తీరు వర్మ టీడీపీ కేడర్ కు నచ్చటం లేదంట. దీంతో, పార్టీకి అనుకూలంగా కాకుండా జై వర్మ అంటూ స్లోగన్స్ ఇచ్చారు. నాగబాబు పర్యటన సమయంలో వర్మ మద్దతు దారుల నినాదాలకు కౌంటర్‌గా జనసేన కేడర్ జై జనసేన అంటూ నినాదాలు చేసారు. పిఠాపురం కేంద్రంగా రోజు రోజుకీ ముదురుతున్న ఈ వివాదం ఇప్పుడు రెండు పార్టీల శ్రేణులకు అంతు పట్టకుండా తయారైందంట.ఇటీవల పిఠాపురంలో జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు చేసిన వ్యాఖ్యలతో రెండు పార్టీ శ్రేణుల మధ్య గ్యాప్ మరింత పెరిగింది. వర్మకు ఎమ్మెల్సీ ఇవ్వకుండా పవన్ సోదరుడు నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వటం.. మంత్రిగానూ ఛాన్స్ ఇవ్వాలని నిర్ణయించటం టీడీపీ కేడర్ కు ఆగ్రహం తెప్పిస్తోంది. పిఠాపురంలో పవన్ గెలుపులో వర్మ కీలక పాత్ర పోషించారు.ఎన్నికల తరువాత క్రమేణా వర్మ ? జనసేన శ్రేణుల మధ్య గ్యాప్ పెరుగుతోంది. స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. జనసేన ప్లీనరీ వేదికగా నాగబాబు ఎవరైనా పవన్ విజయం వెనుక ఉన్నామని భ్రమ పడితే అది వారి ఖర్మ అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల పైన టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.ఇటీవల పిఠాపురం జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్‌తో టీడీపీ శ్రేణులు వాగ్వాదానికి దిగారు. వర్మకు ప్రాధాన్యత ఇవ్వకపోవటంపైన నిలదీసిన కార్యకర్తలు.. వర్మ చెబితేనే పవన్‌కు ఓటు వేసామని తేల్చి చెప్పారు. ఆ క్రమంలో వర్మ ను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలంటూ స్థానికులు కోరుతున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు ఎమ్మెల్సీ హోదాలో నాగబాబు రెండు రోజుల పాటు పిఠాపురంలో పర్యటనకు వచ్చారు. నియోజకవర్గం పెత్తనం తన సోదరుడు చేతిలో పెట్టేలా పవన్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.ఇక నుంచి పిఠాపురం బాధ్యతలు నాగబాబు చూస్తారని జనసేన వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఆ సెగ్మెంట్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతన నిర్మాణాలను నాగబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారు. త్వరలోనే నాగబాబు మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు. నాగబాబు ఎంట్రీతో నియోజకవర్గంలో రెండు పార్టీల కేడర్ మధ్య గ్యాప్ స్పష్టంగా కనిపించింది. జనసైనికులు పార్టీ నినాదాలతో హోరెత్తిస్తే, టీడీపీ శ్రేణులు వర్మ అనుకూల నినాదాలతో మోత మోగిస్తున్నాయి. ఆ క్రమంలో పిఠాపురం కేంద్రంగా వర్మ లక్ష్యంగా చోటు చేసుకునే రాజకీయంగా పై ఉత్కంఠ కొనసాగుతోంది.అలజడి జరిగింది నాగబాబు పర్యటనలోనే అయినా, టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది మాత్రం ఆయన కాదు. అయితే ఫిర్యాదు చేసిన జనసేన నేత పేరు కూడా నాగబాబే కావడంతో అత్యుత్సాహంతో కథనాలు వండి వారుస్తోంది. టీడీపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు అందింది వాస్తవమే, అయితే ఫిర్యాదు చేసింది ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు కాదు, మొయిళ్ల నాగబాబు. ఆయన కూడా జనసేన నాయకుడే. ఆయన ఎవరిపై కేసు పెట్టారనేదే ఇప్పుడు అసలు ప్రశ్న. ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు టీడీపీ నేతలేనా, లేక పసుకు కండువాల ముసుగులో ఉన్న అల్లరి మూకలా..? పోలీస్ విచారణలో తేలాల్సి ఉందినాగబాబు పిఠాపురం పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్యేకంగా సీఎం చంద్రబాబుకి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కి ధన్యవాదాలు చెబుతూ ఓ ప్రెస్ నోట్ విడుదల చేశారు. తన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు స్థానిక జనసేన నేతలకు కూడా థ్యాంక్స్ చెప్పారు. అయితే టీడీపీ నేతలు రచ్చ చేయడంపై ఆయన ఎక్కడా పెదవి విప్పలేదు. నాగబాబు పిఠాపురం పర్యటనలో తనను అడ్డుకుని మోటార్ సైకిల్ అద్దాలు పగలగొట్టారని జనసేన నేత మొయిళ్ల నాగబాబు పోలీసులకు ఫిర్యాదు చేయడం విశేషం. తన విధులకు ఆటంకం కలిగించారంటూ పిఠాపురం అడిషనల్ ఎస్సై జానీ భాషా కూడా మరో ఫిర్యాదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులపై గొల్లప్రోలు పోలీసులు రెండు వేర్వేరు కేసులు నమోదు చేయడం విశేషం.పిఠాపురం వ్యవహారం రెండు పార్టీల అధిష్టానాల వద్దకు వెళ్లింది. ప్రస్తుతానికి ఈ వ్యవహారంపై అధినేతలిద్దరూ సైలెంట్ గానే ఉన్నారు. నాగబాబు తొలి పర్యటనే ఇలా జరగడంతో అటు జనసేన నేతలు కూడా గుర్రుగా ఉన్నారు. పిఠాపురంలో జనసేనకు పక్కలో బల్లెంలా మారేందుకు టీడీపీ నేత వర్మ శక్తి వంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్సీ పదవి వచ్చి ఉంటే వర్మ సైలెంట్ గా ఉండేవారు. కానీ అటు సీటు త్యాగం చేసి, ఇటు పదవి రాకపోవడంతో ఆయన హర్ట్ అయ్యారు. దీంతో పిఠాపురం కాస్త హాట్ సీట్ గా మారింది.

# వైసీపీ సీఎంగా.. భారతి



విజయవాడ, ఏప్రిల్ 7, వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగిస్తున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదుప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతలు మానసికంగా సగం అపజయం పాలయినట్లేనన్న లెక్కలో ఉన్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరికైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న అంచనాలున్నాయి. అందుకే వైఎస్ జగన్ పై గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న క్విడ్ ప్రోకో కేసులలో కనీసం రెండు మూడేళ్లు శిక్షను విధించినా పోటీ చేయడానికి అనర్హత వేటు పడే అవకాశముందని కూడా ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఇప్పటికే ఈ కేసుల విచారణ లో వేగం పుంజుకుందిఈ నేపథ్యంలోనే ఏ మాత్రం జైలుశిక్ష పడితే ఇక జగన్ కు 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశముండదన్నది ఉండవల్లి అరుణ్ కుమార్ విశ్లేషణగా ఒక టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూను బట్టి తెలుస్తోంది. అప్పుడు తప్పనిసరి పరిస్థితుల్లో వైఎస్ భారతిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించాల్సి ఉంటుంది. జగన్ ను కట్టడి చేయాలన్నా, వైసీపీ నుంచి ముప్పు తప్పించుకోవాలనుకున్నా జగన్ కు శిక్షపడటం ఒక్కటే మార్గం. శిక్షపడితే ఎవరూ ఏమీ చేయకుండానే జగన్ పార్టీ సులువుగా దెబ్బతినే అవకాశాలున్నాయి. అందుకే ఈ విషయం తెలిసిన కొందరు సీనియర్ నేతలు, జగన్ కు సన్నిహితంగా ఉన్న లీడర్లతో పాటు బంధువులు కూడా పార్టీని వీడి వెళ్లారంటున్నారు. అయితే అది న్యాయస్థానంలో ఉండటంతో మరి జగన్ విషయంలో జరుగుతున్న ఈ ప్రచారం ఎంత వరకూ నిజమవుతుందన్నది చూడాలి.

## ప్రవీణ్ కేసు..కొత్త మలుపులు..

రాజమండ్రి, విజయవాడ, ఏప్రిల్ 7,పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయంలో క్రమక్రమంగా మీడియా, సోషల్ మీడియా హడావిడి కాస్త తగ్గింది. ఆందోళనకారులు కూడా కాస్త చల్లబడ్డారు. అయితే అప్పటికే జరగాల్సిందందా జరిగిపోయింది. సోషల్ మీడియాలో ఎవరికివారు విశ్లేషకులైపోయారు. అది ప్రమాదం కాదు, హత్యేనంటూ తీర్మానించేశారు. ఆ హత్య ఎలా జరిగిందో కూడా వివరిస్తున్నట్టుగా మాట్లాడారు. ప్రవీణ్ పగడాల సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చేంత వరకు మీడియా, సోషల్ మీడియాలో అది ప్రమాదం కాదు, హత్యేనంటూ హోరెత్తిపోయింది. కానీ సీసీ టీవీ ఫుటేజీలు బయటపడిన తర్వాత ఈ కేసులో చిక్కుముడులు ఒక్కొక్కటే వీడుతున్నాయి. పోలీస్ విచారణపై తమకు నమ్మకం ఉందని ఎక్కువగా స్పందించవద్దని కుటుంబ సభ్యులే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు వరుస కేసులు నమోదవడం విశేషంప్రవీణ్ పగడాల మరణం తర్వాత సోషల్ మీడియాలో హేట్ స్పీచ్ వైరల్ గా మారింది. కొంతమంది తీవ్రంగా స్పందించారు. మతాలను మధ్యలోకి తీసుకొచ్చారు. గతంలో వార్నింగ్ లు ఇచ్చినవారే ఇప్పుడు చంపేసి ఉంటారని అనుమానించారు. సీసీ టీవీ ఫుటేజీలు బయటకొచ్చిన తర్వాత కూడా ఇది ముమ్మాటికీ హత్యనంటూ మాజీ ఎంపీ హర్షకుమార్ చేసిన వ్యాఖ్యల్ని పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. అది హత్యే అయితే అందుకు మీ దగ్గరున్న ఆధారాలు చూపండి అంటూ నోటీసులిచ్చారు. హర్షకుమార్ కూడా తగ్గేది లేదన్నారు. అసలు అది హత్య కాదంటూ మీ దగ్గర ఉన్న ఆధారేంటో చూపెట్టాలన్నారు. తాను రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ద్వారా వివరాలు రాబడతానని చెబుతున్నారు.హర్షకుమార్ సంగతి పక్కనపెడితే.. క్రిస్టియన్ సామాజిక వర్గం నుంచి కూడా కొంతమంది పాస్టర్లు, ఇతర సంఘాల నేతలు ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తీవ్ర ఆరోపణలు చేశారు. సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేశారు. ఈ ఆరోపణలన్నిటినీ పోలీసులు నిశితంగా గమనించారు. అసత్య ప్రచారం చేయొద్దని, మత విద్వేషాలు రెచ్చగొట్టొద్దని గతంలోనే పోలీసులు విజ్ఞప్తి చేశారు. అయినా కూడా కొంతమంది మరింత దూకుడుగా వ్యవహరించారు. అప్పటికప్పుడు పోలీసులు సంయమనం పాటించారు. ప్రవీణ్ పగడాల మృతిపై ఆందోళనలు కాస్త సద్దుమణిగిన తర్వాత ఆరోపణలు చేసిన వారిపై దృష్టి పెట్టారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన వారిపై కూడా వారు ఫోకస్ పెంచారు. వారందరికీ ఇప్పుడు నోటీసులిస్తున్నారు. ఆయన మృతి విషయంలో ఏమైనా కొత్త విషయాలు తెలిస్తే తమకు సమాచారం అందించాలంటున్నారు. అదే సమయంలో మరింత దూకుడుగా వ్యవహరించి, తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు కేసులు పెట్టారుప్రవీణ్ మరణంపై సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేస్తూ, ప్రజల్ని రెచ్చగొడుతున్నారనే ఆరోపణలపై తాజాగా ఇద్దరిపై కేసులు పెట్టారు పోలీసులు.

# ఆక్వారంగం.... సాయం కోసం ఎదురు చూపులు

ఏలూరు, ఏప్రిల్ 7, అమెరికా సుంకాల కారణంగా నష్టపోతున్న ఆక్వా రంగానికి అండగా ఏపీ సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. రైతుల పరిస్థితిని వివరిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు చంద్రబాబు లేఖ రాశారు. ట్రంప్ విధిస్తున్న అడ్డగోలు సుంకాల నుంచి ఆక్వా ఉత్పత్తులు మినహాయింపు పొందేలా ప్రయత్నాలు చేసి రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు.రాష్ట్ర జీడీపీలో ఆక్వా రంగం కీలకమైన భూమిక పోషిస్తోందని, సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. భారత దేశం నుంచి వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై అమెరికా 27శాతం దిగుమతి సుంకం విధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు 2.55 బిలియన్ డాలర్ల విలువైన సముద్ర ఆహార ఉత్పత్తులు ఎగుమతయ్యాయి. వీటిలో రొయ్యలే 92శాతం వాటాను కలిగున్నాయి. అమెరికా దేశానికి రొయ్యల ఎగుమతిలో కీలకమైన భారత దేశంపై 27శాతం దిగుమతి సుంకం కారణంగా ఆక్వా రైతాంగం నష్టపోతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు.ఇక ఈక్వెడార్ వంటి ఎగుమతిదారులపై కేవలం 10శాతం సుంకమే విధించింది అమెరికా. ఇది మన దేశానికి పరోక్షంగా నష్టం చేస్తూ వారికి అనుకూలంగా మారుతుందన్నారు. దీనికి తోడు మన దేశ ఎగుమతిదారులు ఇప్పటికే 5.77 శాతం కౌంటర్ రెయిలింగ్ డ్యూటీ భారాన్ని మోస్తున్నారు. అన్ని సుంకాలను కలుపుకుంటే ఈక్వెడార్, భారత్ దేశానికి మధ్య సుంకాల వ్యత్యాసం దాదాపు 20శాతం ఉంటుంది.అమెరికా విధించిన కొత్త సుంకం ఏప్రిల్ 5 నుంచి అమల్లోకి వచ్చింది. దీని కారణంగా అమెరికా వెళ్లే అన్ని ఎగుమతులపైన ఈ భారం పడుతుందని అభిప్రాయపడ్డారు చంద్రబాబు. గతంలో వచ్చిన ఆర్డర్స్ కు అనుగుణంగా ఇప్పటికే సేకరించిన ఉత్పత్తులు ప్యాకింగ్ చేయబడి కోల్డ్ స్టోరేజ్ పోట్లలో ఉన్నాయి. కొత్త నిబంధనల వల్ల ఈ ఉత్పత్తులపై సుంకాల భారం పడుతుంది.యూరోపియన్ యూనియన్ లో భారతీయ ఎగుమతిదారులు 50శాతం తనిఖీ రేట్లు, 4 నుంచి 7 శాతం దిగుమతి సుంకంతో సహా నాన్ టారిఫ్ అడ్డంకులు ఎదుర్కొంటున్నారు. కానీ వియత్నం వంటి దేశాలు యూరోపియన్ యూనియన్ తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కింద జీరో డ్యూటీ పొందాయి. ఈ కారణంగా వియత్నాం వంటి దేశాలు యూరోపియన్ మార్కెట్ ను ఆక్రమిస్తున్నాయని తెలిపారు చంద్రబాబు.ఇక వియత్నాం, థాయిలాండ్, జపాన్ దేశాల మార్కెట్లు భారత్ నుంచి సీ ఫుడ్స్ కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేసి అమెరికాకు ఎగుమతి చేస్తాయి. అయితే, ఇప్పుడు అంతిమ ఉత్పత్తులపై విధించిన అధిక ట్యాక్స్ ల కారణంగా ఆ దేశాలు కూడా మనకిచ్చిన ఆర్డర్స్ ను రద్దు చేసుకున్నాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజ్ లు కూడా నిండిపోవడంతో చేతికి వచ్చిన ఆక్వా పంటను ఎక్కడ ఉంచాలో కూడా తెలియడం లేదని గందరగోళమైన పరిస్థితిలో రైతాంగం ఉందని తెలిపారు. మరోవైపు 27శాతం సుంకాల కారణంగా రైతుల నుంచి పంట సేకరించడాన్ని ఎగుమతిదారులు నిలిపేశారు. ఈ పరిణామాలు రాష్ట్ర ఆక్వా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయన్నారు చంద్రబాబు

## విశాఖ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విశాఖపట్నం,అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖ విమానాశ్రాయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా డుంబ్రిగూడ మండలం, పోతంగి పంచాయతీ పెదపాడు గ్రామానికి బయలుదేరారు. గిరిజన గ్రామాల అభివృద్ధి నిమిత్తం చేస్తూనే “అడవి తల్లి బాట” కార్యక్రమానికి పెదపాడు గ్రామంలో అయన శ్రీకారం చుడతారు. అంతకు ముందు విమానాశ్రయంలో విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్.హరేంద్రప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్, పార్టీ పీఏసీ సభ్యులు కోన తాతారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ, పార్టీ నేతలు డాక్టర్ సందీప్ పంచకర్ల, పసుపులేటి ఉషాకిరణ్, బోడపాటి శివదత్, భీశెట్టి వసంత లక్ష్మి తదితరులు ఘన స్వాగతం పలికారు

# పవన్ అలా ముందుకు...



విజయవాడ, ఏప్రిల్ 7, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేందుకు బాటలు మెరుగుపర్చుకుంటున్నారు. అన్ని సామాజికవర్గాలను కలుపుకుని వెళుతూ తన లక్ష్యాన్ని ఆయన నిర్దేశించుకున్నట్లే కనపడుతుంది. తనకు ఇంతటి విజయాన్ని అందించిన కాపు సామాజికవర్గంతో పాటు అభిమానుల ఆశలు నీరుగార్చకుండా కొంత ఆలస్యమయినా అనుకున్న టార్గెట్ ను రీచ్ అవ్వడానికి ఒక మార్గాన్ని రూపొందించుకుంటున్నారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇటు కాపు సామాజికవర్గం, అటు కమ్మ సామాజికవర్గంతో పాటు బీసీ ఓటర్లతో పాటు అన్ని వర్గాలను తనకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు పవన్ కల్యాణ్ చేస్తున్నట్లే కనిపిస్తుంది.ఒకవైపు కేంద్ర ప్రభుత్వం నుంచి ఫుల్లు సపోర్టు పవన్ కల్యాణ్ కు ఉంది. మోదీ నుంచి కింది స్థాయి నేతల వరకూ పవన్ కల్యాణ్ ను అభిమానిస్తున్నారు. పవన్ కల్యాణ్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తక్కువ సార్లు ఢిల్లీకి వెళుతూ వారితో సత్సంబంధాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూ ఫ్యూచర్ లో తనకు అండగా నిలబడేందుకు అన్ని రకాలుగా ఒక్కొక్క మెట్టును పేర్చుకుపోతున్నారు. బీజేపీ కూడా పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రిగా చూడాలని గట్టిగా అనుకుంటుందన్న వార్తలు వస్తున్నాయి. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాదు. ఇప్పుడు కాకుండా అవసరమైన సమయంలో పవన్ ను సీఎం పదవి ఎక్కించాలన్న ఉద్దేశ్యంతో కమలనాథులున్నారు.పవన్ కల్యాణ్ కూడా నిదానంగా మెట్లను పేర్చుకుపోతున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పుడు అందరి మనిషిలా కనిపిస్తున్నారు. ఇటు తెలుగుదేశం పార్టీ క్యాడర్ తో పాటు మిగిలిన సామాజికవర్గాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఫ్యూచర్ సీఎంగా అడుగులు వేస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒకవైపు హిందుత్వాన్ని భుజానకెత్తుకున్నారు. సనాతన ధర్మం పేరుతో పవన్ కల్యాణ్ అటు బీజేపీ మనసును దోచుకోవడవే కాకుండా ఇటు హిందుత్వ నినాదాన్ని అందుకుని తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకును ఏర్పాటు చేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతం ఉ వ ముఖ్యమంత్రి పదవితో సరిపెట్టుకున్నా ఆయన గోల్ మాత్రం ముఖ్యమంత్రి పదవి అనేలా వ్యవహార శైలి కనివిస్తుంది. తాజాగా భద్రాచలం రామయ్య కల్యాణానికి హాజరు కావడం కూడా అందులో భాగమేనంటున్నారు. కమ్మ సామాజికవర్గం కూడా చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ ను మాత్రమే ముఖ్యమంత్రిగా కోరుకుంటారు. జగన్ ను ఎట్టిపరిస్థితుల్లో వారు అంగీకరించే పరిస్థితి ఉండదు. ఆర్థికంగా, సామాజికపరంగా, ఎన్ఆర్ఐల నుంచి పారిశ్రామికవేత్తలు, సినీ పెద్దల వరకూ చంద్రబాబు, లోకేశ్ తర్వాత పవన్ కల్యాణ్ కు ముఖ్యమంత్రి పదవి రావాలని కోరుకుంటారు. ఇక ఇటు కాపు సామాజికవర్గం, అటు అభిమానుల బలమైన కోరిక పవన్ సీఎం కావడమే. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. గిరిజనులు, దళితులు, బలహీనవర్గాల ప్రతినిధిగా పవన్ కల్యాణ్ తనను తాను మలచుకుంటూ పోతున్నారు. అయితే సుదీర్ఘ కాలం పాటు వేచి చూసైనా పవన్ కల్యాణ్ తన గోల్ ను చేరే అవకాశాలు మాత్రం లేకపోలేదు.

# గర్భం కాని గర్భం...

## 9 నెలల తర్వాత అసలు రహస్యం

రాజమండ్రి, ఏప్రిల్ 7,అమ్మా.. అనే పిలుపు మహిళల జీవితంలో ఎంతో అమూల్యమైనది. అమ్మతనంతోనే తమ జీవితం పరిపూర్ణమవుతుందని ఎంతో మంది మహిళలు నమ్ముతారు. అయితే, ప్రస్తుతమున్న కాలంలో అమ్మతనం అనేది చాలా మంది మహిళలకు అంత సులువుగా దొరకట్లేదు. సంతానలేమి సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. పెళ్లైన ఎన్నో జంటలు సంతానం కోసం ఏళ్లపాటు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇదే పరిస్థితి ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలానికి చెందిన ఓ మహిళకు ఎదురైంది. పెండ్లి జరిగి ఏళ్లు గడుస్తున్నా గర్భం దాల్చకపోవటంతో ఇరుగుపొరుగులు, ఇంట్లోవాళ్ల మాటలు భరించలేక ఆ మహిళ ఎవ్వరూ ఊహించని సాహసానికి ఒడిగట్టింది. దీంతో తొమ్మిది నెలలు మానసిక యాతన అనుభవించింది.దేవీపట్నం మండలంకు చెందిన జంటకు పెళ్లి జరిగి తొమ్మిదేళ్లు అయినా సంతానం కలగలేదు. దీంతో మహిళ సంతానలేమి కారణంగా సూటిపోటి మాటలు ఎదర్కోక తప్పలేదు. వారి మాటలను భరించలేక పోయిన మహిళ గర్భం దాల్చానంటూ అందరినీ నమ్మించింది. ప్రతినెలా భర్తతో కలిసి రాజమహేంద్రవరం ఆస్పత్రికి వెళ్లేది. భర్తను బయటే ఉంచి వైద్యురాలి వద్దకు వెళ్లేది. గర్భం దాల్చడానికి తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి మాట్లాడి వెళ్లిపోతుండేది. భర్తకు, అత్తింటిలోని వారికి మాత్రం వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పేది.నెలలు గడుస్తుండటంతో గర్భిణిలా కనిపించేందుకు చీర లోపల ఒత్తుగా దుస్తులు అమర్చుకునేది. తొమ్మిది నెలలు నిండడంతో ఈనెల 3న భర్త, అత్తతో కలిసి రాజమహేంద్రవరం ఆసుపత్రికి ప్రసవం కోసమని వెళ్లింది. అక్కడ ఏం చేయాలో ఆమెకు పాలుపోలేదు. దీంతో ఆ మహిళ మరో కొత్త ప్లాన్ వేసింది. ఆస్పత్రి వద్దకు వెళ్లాక వెంటనే వస్తానని చెప్పి భర్త, అత్తకు దూరంగా వెళ్లింది. ఎంతసేపటికి భార్య రాకపోవటంతో ఆస్పత్రి వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల్లో భర్త, అతని తల్లి వెతికారు. ఆచూకీ దొరక్కపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విజయ సారథి


# ఈ వేసవిలో కివీ పండు చేసే ఆరోగ్య అద్భుతాలు తెలిస్తే మీరు వదిలిపెట్టరు



ఆరోగ్యంగా ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు ఏం తినాలి? ఏం తినకూడదు? అనే విషయాన్ని కచ్చితంగా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యంగా ఉండాలి అనుకునే వారు ముఖ్యంగా పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవాలి. అందులోనూ సీజనల్ ఫ్రూట్స్ ను తినడం పొరపాటున కూడా మరిచిపోవద్దు. కివి పండ్లలో ఫుల్ పోషకాలు ప్రస్తుతం వేసవి కాలంలో ఉన్నాం. ఈ సీజన్లో దొరికే పండ్లను తింటే ఎంతో మంచిది. ఇక ఈ సీజన్లో మనం కివి పండును ఎక్కువగా తింటే మంచిదని చెప్పవచ్చు. కివి పండులో విటమిన్లు, విటమిన్ సి, విటమిన్ ఈ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్ వంటి పోషకాలతో మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఈ కివి పండును వేసవిలో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కివి పండ్లతో చర్మ ఆరోగ్యం కివి పండ్లను ప్రతిరోజు తినడం వల్ల చర్మ సమస్యలు దూరమవుతాయి. ముఖ్యంగా వేసవికాలంలో కివి పండు చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. కివి పండ్లు విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతాయి. వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ ప్రక్రియకు ఎంతగానో దోహదం చేస్తాయి. కివి పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎముకలు బలోపేతం అవుతాయి. కివి పండుతో గుండె ఆరోగ్యం కివి పండ్లు కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. కివి పండులో ఉండే పోషకాలు విటమిన్ సి, పాలిఫెనాల్స్, పొటాషియం వంటివి గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. కివి పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుస్తాయి. వీటిలో ఉండే విటమిన్ సి కారణంగా మన కంటి చూపు మెరుగు పడుతుంది. 5 కివి పండ్లతో శరీరంలో మంచి బ్యాక్టీరియా చైనా, తైవాన్ ప్రధాన భూభాగానికి చెందినది అయిన కివి పండు న్యూజిలాండ్, కాలిఫోర్నియా వంటి దేశాలలో వాణిజ్యపరంగా బాగా పండిస్తారు. ప్రస్తుతం మనదేశంలో కూడా ఇది అన్ని ప్రాంతాలలోనూ అందుబాటులో ఉంది. కివి పండును చైనీస్ గూస్ బెర్రీ అని పిలుస్తారు. కివి పండ్లను తింటే మన శరీరంలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. బీపీని, డయాబెటిస్ ను కంట్రోల్ చేసే కివీ పండు గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుంచి కివీ ఉపశమనం కలిగిస్తుంది. బీపీని, డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. ఆస్తమా లక్షణాలను తగ్గిస్తుంది. క్యాన్సర్ నివారణకు ఎంతగానో దోహదం చేస్తుంది. మన బరువు తగ్గడానికి కూడా కివి పండు అద్భుతంగా పనిచేస్తుంది.

# నాటు సారా తాగడం ఏం జరుగుతుందో తెలుసా..?

"నాటు సారా" అంటే దేశీయంగా తయారుచేసే ఒక రకమైన మద్యము. దీనిని బెల్లం లేదా ఇతర పులియబెట్టిన పదార్థాల నుండి తయారుచేస్తారు. ఇది చట్టవిరుద్ధంగా తయారుచేయబడుతుంది. ఇది తరచుగా ప్రమాదకరమైన పదార్థాలను కలిగి ఉంటుంది, ఇది వినియోగదారులకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. దీని తయారీ, అమ్మకం,వినియోగం అనేక ప్రాంతాలలో నిషేధించబడింది. తయారీ విధానం: నాటు సారాను సాధారణంగా పులియబెట్టిన బెల్లం, ఇతర పదార్థాలతో తయారు చేస్తారు. ఈ ప్రక్రియలో సరైన పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ప్రమాదకరమైన రసాయనాలు, బ్యాక్టీరియా ఏర్పడే అవకాశం ఉంది. ప్రమాదాలు: నాటు సారాలో మిథనాల్ వంటి విషపూరిత పదార్థాలు ఉండవచ్చు. దీని వల్ల కళ్ళు పోవడం, కాలేయం దెబ్బతినడం, గుండె సంబంధిత సమస్యలు, చివరికి మరణం కూడా సంభవించవచ్చు. చట్టపరమైన సమస్యలు: నాటు సారా తయారు చేయడం, విక్రయించడం, తాగడం చట్టవిరుద్ధం. దీనిని తయారుచేసేవారు, విక్రయించేవారు, తాగేవారు చట్టపరమైన చర్యలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఆరోగ్య సమస్యలు: నాటు సారా తాగడం వల్ల తక్షణ ఆరోగ్య సమస్యలతో పాటు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. ఇది కాలేయానికి, మూత్రపిండాలకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. నాటు సారాకు బదులుగా చట్టబద్ధంగా విక్రయించే మద్యం తాగడం సురక్షితం. కాలేయ వ్యాధులు: నాటు సారాలో ఉండే అధిక ఆల్కహాల్ శాతం కాలేయాన్ని దెబ్బతీస్తుంది. దీని వల్ల కాలేయ సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయి. 5 5 గుండె సంబంధిత సమస్యలు: నాటు సారా తాగడం వల్ల రక్తపోటు పెరిగి గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. కడుపు సంబంధిత సమస్యలు: నాటు సారా కడుపులో మంటను కలిగిస్తుంది. దీని వల్ల అల్సర్, గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. నాటు సారా తాగడం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, మానసిక సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కంటి చూపు మందగించడం: నాటు సారాలో మిథనాల్ అనే విషపూరితమైన రసాయనం ఉండటం వల్ల కంటి చూపు మందగించే ప్రమాదం ఉంది. ఒక్కోసారి పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. కిడ్నీ సమస్యలు: నాటు సారా కిడ్నీల పనితీరును దెబ్బతీస్తుంది. దీని వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ వచ్చే ప్రమాదం ఉంది. న్యూరోలాజికల్ సమస్యలు: నాటు సారా తాగడం వల్ల నరాల బలహీనత, పక్షవాతం వంటి న్యూరోలాజికల్ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మరణం: నాటు సారాలో మిథనాల్ అనే విషపూరితమైన రసాయనం ఉండటం వల్ల ఒక్కోసారి మరణం కూడా సంభవించవచ్చు. నాటు సారా తాగడం వల్ల కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం కూడా ప్రమాదంలో పడుతుంది. కాబట్టి, నాటు సారా తాగడం మానుకోవడం చాలా ముఖ్యం.



# చిరుధాన్యాలు కాదు ఆరోగ్యాన్నిచ్చే సిరిధాన్యాలు.. వదిలిపెట్టకండి

మన ఆరోగ్యం ఎవరి చేతులలోనూ ఉండదు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. ముఖ్యంగా మనం తినే ఆహారంలోనే ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత సంపద ఉన్న ఆరోగ్యంగా లేకుంటే ఏం చేసినా, ఎంత సంపాదించినా వేస్ట్. ఆరోగ్యం లేకుంటే జీవితమే వృధా అవుతుంది. చిరు ధాన్యాలపై ప్రజలలో పెరిగిన అవగాహన మరి మనకు ఆహారం అనగానే పండ్లు ,కూరగాయలు,ఆకు కూరలే గుర్తొస్తాయి. కానీ ఈ మధ్య కాలంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందుతున్న ఆహారం చిరు ధాన్యాలు. ఇటీవల కాలంలో జనాలకు వీటిపైన చాలా అవగాహన పెరిగింది. చాలా చోట్ల చిరుదాన్యాలతో తయారు చేసిన ఆహార ఉత్పత్తులు లభిస్తున్నాయి. చిరు ధాన్యాల టిఫిన్ సెంటర్లు వెలుస్తున్నాయి. ఇక చిరు ధాన్యాలతో పిండి వంటలు కూడా తయారు చేస్తున్నారు. చిరు ధాన్యాలలో వేటికవే స్పెషల్ ఇక ఎలాంటి చిరు ధాన్యాలతో మనం ఆరోగ్యంగా ఉంటామో తెలుసుకుందాం. చిరు ధాన్యాలలో కొర్రలు, రాగులు, సజ్జలు, జొన్నలు, అండ్రు కొర్రలు ఇలా చాలానే ఉన్నాయి. ఈ చిరు దాన్యాలన్నీ వేటికవే స్పెషల్. చిరు ధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని భావించే వారు వీటిని ఒక టైం టేబుల్ ప్రకారం ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. చిరుధాన్యాలతో ఆరోగ్యం చిరు ధాన్యాలలో మన శరీరానికి కావలసిన బోలెడు మిటమిన్లు, పోషకాలు ఉంటాయి. చిరు ధాన్యాలు ముఖ్యంగా మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవ్వటంతో పాటు మన శరీర బరువును తగ్గించటానికి చాలా బాగా ఉపయోగపడతాయి. అలాంటి ఆరోగ్యానిచ్చే వాటిలో రాగులు ఒకటి . ఇవి ఎముకలను బలంగా మారుస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, అనీమియాను నివారిస్తాయి. రాగులు ఆహారంలో




చేర్చుకుంటే ఆరోగ్యం రాగులను నానబెట్టి మొలకలు వచ్చాకా తినవచ్చు ఇలా తినడం వలన శరీరానికి మెరుగైన పోషకాలు అందుతాయి. ఆహారంలో రాగులను వివిధ రూపాల్లో చేర్చుకోవచ్చు . రాగులను పిండిగా చేసుకుని రాగి జావ చేసుకోవచ్చు రాగిజావ మంచి పౌష్టికాహారం. రాగి పిండితో దోశ,ఇడ్లీలు కూడా చేసుకోవచ్చు. రాగి సంకటి చేసుకుని తిన్నా మంచిదే. గుండె సమస్యరాకుండా చేసే జొన్నలు ఇక చిరుదాన్యాలలో మరొక ముఖ్యమైన సిరి ధాన్యం జొన్నలు, ఈ చిరు ధాన్యాలు తినడం వలన హార్ట్ ను హెల్దీగా ఉంచుతాయి. మన శరీరంలో గుండె ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో చాలా మందిని హార్ట్ సమస్య వెంటాడుతుంది. ఇక హార్ట్ సమస్యను అరికట్టడానికి తృణ ధాన్యాలలో మేలైనవి జొన్నలు. శరీరంలో ఇమ్యూనిటీ నీ పెంచుతుంది. శరీరంలో అనేక మంచి మార్పులను తెస్తుంది. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర జొన్నలు అధిక బరువును నియంత్రిస్తాయి. బరువు తగ్గించటంలో జొన్నల పాత్ర చాలా కీలకం. చెడు కొలెస్ట్రాల్ ను కరిగిస్తుంది. షుగర్ లెవల్ ను పెరగకుండా అరికడుతుంది. జొన్నలని నానబెట్టి మొలకలుగా తినవచ్చు,లేదా జొన్నలను పిండిగా చేసి జొన్నరొట్టెల రూపంలో ఆహారంగా తినవచ్చు. జొన్న ఇడ్లీ, జొన్న దోశ వంటివి కూడా చేసుకుని తినవచ్చు. ఈ జొన్నలలో మాంసకృతులు అధికంగా ఉంటాయి. రక్తం పెరగటానికి తోడ్పడే ఇనుము ,క్యాల్షియం బి మిటమిన్లు ఉంటాయి. ఆరోగ్యానికి మేలు చేసే చిరు ధాన్యాలలో సజ్జలు స్పెషల్ ఫైబర్, మెగ్నీషియం పొటాషియం, జింక్ వంటి పోషకాలు సజ్జలలో పుష్కలంగా ఉంటాయి. అన్ని చిరు ధాన్యాలలో కెల్ల అధిక పోషకాలు సజ్జలలో ఉంటాయి..వీటిని ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణశక్తి మెరుగుపడుతుంది. సజ్జలను ఆహారంలో చేర్చుకుంటే మల బద్ధకం సమస్య ఉన్నవారికి ఉపశమనం కలుగుతుంది. అలాగే గుండె సంబంధిత వ్యాధులను అరికడుతుంది గుండె జబ్బుల ప్రమాదం రాకుండా సజ్జలు కాపాడుతాయి. డయాబెటిస్ ఉన్న వారికి సజ్జలు సూపర్ ఫుడ్ రక్త ప్రసరణలో గ్లూకోజ్ ను నిదానంగా విడుదల అయ్యేలా చేస్తాయి సజ్జలు. రక్తపు చక్కర స్థాయిలను ఆకస్మికంగా పెరగకుండా సజ్జలు అరికడతాయి. ఇవి మధుమేహం వున్న వారికి లేదా మధుమేహం బారిన పడే అవకాశాలు ఉన్న వ్యక్తులకు మంచి ఆహారం. సజ్జలు మధుమేహం బారిన పడకుండా కాపాడతాయి. సజ్జలను అన్నంగా, సజ్జల జావగా, ఇడ్లీ, దోశ వంటివి చేసుకుని కూడా తీసుకోవచ్చు. ముఖ్యమైన సిరి ధాన్యం కొర్రలు ఇక చిరుధాన్యాలలో మరో ముఖ్యమైన ఆహారంగా కొర్రలు చెప్పవచ్చు. కొర్రలలో ప్రోటీన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మరియు ఖనిజాలు సమపాళ్ళలో ఉండి ఆహారంలో భాగంగా తీసుకున్న వారికి మేలు చేస్తాయి. కొర్రలతో తినేవారికి బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మధుమేహం,ఊబకాయం లాంటివి అస్సలు దరిచేరవు. ఊబకాయం, డయాబెటిస్ కు కొర్రలతో చెక్ బరువుని తగ్గించడంలో సహాయపడుతుంది. కోలన్ క్యాన్సర్ తో పాటు చాలా రకాల క్యాన్సర్ లను రాకుండా అరికడుతుంది .రక్తంలో చక్కెర స్థాయిలను అరికడుతుంది .ఈ కొర్రలను ఏ వయస్సు వారు అయినా తినవచ్చు. కొర్రలు రక్త హీనతను తగ్గిస్తాయి. జీర్ణ సమస్యలను తగ్గించటానికి దోహదం చేస్తాయి. అండ్రు కొర్రలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మనం చెప్పుకోవలసిన మరొక ముఖ్యమైన సిరి ధాన్యం అండ్రు కొర్రలు. ఈ అండ్రు కొర్రలను బ్రౌన్ టాప్ మిల్లెట్ అని చెబుతారు. అండ్రు కొర్రలను ఆహారంలో భాగంగా చేసుకుంటే కఫ సంబంధమైన సమస్యలు తగ్గుతాయి. ఇది జీర్ణవ్యవస్థకు ఎంతగానో దోహదం చేస్తుంది. పైల్స్, ఫిస్టులా, హెమరాయిడ్స్, అల్సర్స్ తో పాటు కొన్ని రకాల క్యాన్సర్లను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. కీళ్ళ నొప్పులకు చెక్ పెట్టే అండ్రు కొర్రలు అండ్రు కొర్రలు కీళ్లనొప్పులను తగ్గిస్తాయి. మతిమరుపు రాకుండా సహాయం చేస్తాయి. ఎముకలకు బలాన్ని ఇస్తాయి. మధుమేహ వ్యాధిని నియంత్రించడంలో ఇవి కీలకంగా పనిచేస్తాయి. రక్త హీనతను తగ్గించటంలో కీలక భూమిక పోషిస్తాయి. అలాగే జ్వరం, జలుబు వంటి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి.

# మైగ్రేన్ తలనొప్పి వేధిస్తుందా? అయితే ఈ జాగ్రత్తలు తీసుకోండి

మైగ్రేన్ ఇది ఒక విపరీతమైన తలనొప్పి. మైగ్రేన్ తో బాధ పడేవారు మరే ఇతర పనులపైనా ఫోకస్ పెట్టి పని చెయ్యలేరు. అసలు మైగ్రేన్ తలనొప్పి ఎందుకు వస్తుంది? మైగ్రేన్ తలనొప్పి సాధారణంగా ఒకవైపున గుచ్చుకున్నట్టు, కొట్టుకున్నట్టు ఒక రకమైన బాధను కలిగిస్తూ వచ్చే తలనొప్పి. ఏదైనా కాంతిని చూసినా, శబ్దాన్ని విన్నా భరించలేని సున్నితత్వం తో కూడిన తలనొప్పి. వికారం, వాంతులు వంటి లక్షణాలతో కూడినటువంటి తలనొప్పి. మైగ్రేన్ తలనొప్పికి కారణాలు ఎన్నో మైగ్రేన్ తలనొప్పి తో బాధపడే వారికి కళ్ళ చుట్టూ నొప్పి, దృష్టిలో మార్పులు కూడా చోటు చేసుకుంటాయి. ఒత్తిడి వల్ల, నిద్రలేమి సమస్యల వల్ల, హార్మోన్లలో జరిగే మార్పుల వల్ల, జన్యుపరమైన అంశాల వల్ల కూడా మైగ్రేన్ వచ్చే అవకాశం ఉంది. మైగ్రేన్ రావడానికి ఇది అని పర్టిక్యులర్ గా కారణాన్ని చెప్పలేము. మైగ్రేన్ దీర్ఘకాలంగా ఉంటే, అది మానసిక ఒత్తిడిని పెంచి పనిసామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మైగ్రేన్ నియంత్రించకపోతే నరాల సమస్యగా మారే అవకాశం



దీర్ఘకాలిక మైగ్రేన్ గల వ్యక్తులు తరచుగా మానసిక, శారీరక అనారోగ్యానికి గురవుతారు. మైగ్రేన్ నియంత్రించకపోతే, అది నరాల సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉంటుంది. ఈ తలనొప్పికి తగినంత నీరు తాగకపోవడం, అనారోగ్యకరమైన ఆహారం, మితిమీరిన కాఫీ లేదా ఆల్కహాల్ తీసుకోవడం వంటి అనేక కారణాలు కూడా ఉంటాయి. స్మోకింగ్, బహుళ రకాల రసాయనాలతో తయారైన ప్రాసెస్డ్ ఫుడ్ కూడా మైగ్రేన్ తలనొప్పికి కారణం అవుతుంది. ఆహారపు జాగ్రత్తలు మైగ్రేన్ ఉన్నవారు గ్లుటెన్, ప్రాసెస్డ్ ఫుడ్, ఆల్కహాల్, కాఫీ, చాక్లెట్, ఎక్కువ ఉప్పు, కారంగా ఉండే ఆహారం ఎక్కువ తినకూడదు. బదులుగా ఆకుకూరలు, పండ్లు,కూరగాయలు తీసుకోవాలి తగినంత నీరు, పొటాషియం అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. తరచుగా ఆహారాన్ని మానేయకుండా ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యానం లంచ్ ,అలాగే రాత్రికి పళ్ళు తింటే మైగ్రేన్‌ను తగ్గించే అవకాశం ఉంది అయితే వెంటనే వీటిని తినండి! మైగ్రేన్ నివారణ మార్గాలు నియంత్రిత జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారం, సమయానికి నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించడం వంటి మార్పులు మైగ్రేన్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ యోగాసనాలు, ధ్యానం చేయడం వల్ల మైగ్రేన్ తీవ్రత తగ్గే అవకాశం ఉంది. ఎక్కువ నీరు తాగడం,తొందరగా జీర్ణం అయ్యే తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిది , రాత్రి సమయంలో ఆలస్యం చేయకుండా తొందరగా భోజనం చేసే తగినంత విశ్రాంతి తీసుకోవడం కూడా మైగ్రేన్ ను తగ్గించడానికి దోహదం చేస్తుంది.




## అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'.. తెలుగు టీజర్ చూశారా?




కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్.. ఇప్పుడు గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీతో మరికొద్ది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. రీసెంట్ గా పట్టుదల సినిమాతో థియేటర్లలో సందడి చేసిన ఆయన.. అనుకున్నంత స్థాయిలో హిట్ అందుకోలేకపోయారు. దీంతో ఇప్పుడు గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీపై భారీ హోప్స్ పెట్టుకున్నారు టాలీవుడ్ బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించిన ఆ సినిమాకు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించారు. సీనియర్ హీరోయిన్ త్రిష ఫిమేల్ లీడ్ రోల్ పోషించగా, జీవీ ప్రకాష్ కుమార్ మ్యూజిక్ అందించారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తవ్వగా.. ఏప్రిల్ 10న తెలుగు, తమిళ, హిందీలో రిలీజ్ కానుందీ మూవీ. అయితే సంక్రాంతికి సినిమా రిలీజ్ అవ్వాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. ఇప్పుడు మేకర్స్ సమ్మర్ స్పెషల్ గా రిలీజ్ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన మేకర్స్.. సినిమా నుంచి టీజర్ తోపాటు సాంగ్స్ ను విడుదల చేశారు. రీసెంట్ గా తమిళ మూవీ వెర్షన్ ట్రైలర్ ను కూడా తీసుకొచ్చారు మేకర్స్. ఇప్పుడు తాజాగా తెలుగు ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ట్రెండింగ్ మ్యూజిక్ తో గ్లింప్స్ స్టార్ట్ అవ్వగా.. అజిత్ క్రేజీగా కనిపించారు. ఆ తర్వాత వివిధ లుక్స్ లో ఆయన సందడి చేశారు. సినిమాలో విభిన్న పాత్రల్లో ఆయన కనిపించనున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. త్రిష ఎవర్ గ్రీన్ గా ఉండగా.. క్యాస్టింగ్ మాత్రం భారీగా ఉందనే చెప్పాలి. ట్రైలర్ లో అజిత్ డైలాగ్స్ కొన్ని ఆకట్టుకుంటున్నాయి. 'చేతులు ఉంటాయి.. ముక్కు ఉంటుంది.. కళ్లు ఉంటాయి.. కానీ ఊపిరే..' 'హింస నా కొడుకు కోసం వదిలిపెట్టా.. కానీ నా కొడుక్కే కష్టం వస్తే ఊరుకోను' అంటూ చెప్పిన అజిత్ డైలాగ్స్ కొన్ని క్రేజీగా ఉన్నాయి. అయితే ప్రస్తుతం ట్రైలర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కానీ ట్రైలర్ చూస్తుంటే రొటీన్ కమర్షియల్ యాంగిల్ కనిపిస్తుందని నెటిజన్లు చెబుతున్నారు. రెగ్యులర్ యాక్షన్ డోస్ అని అంటున్నారు. అక్కడకక్కడ యాక్షన్ సీన్స్ ఓకే కానీ ఓవరాల్ గా అంతగా లేదని కామెంట్లు పెడుతున్నారు. ట్రైలర్ లో వచ్చిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ కూడా ఓల్డ్ ఫార్మాట్ లో ఉందని అంటున్నారు. మరి గుడ్ బ్యాడ్ అగ్లీ తెలుగులో ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.



## మహేష్‌లా ఎన్టీఆర్ కూడా తప్పు చేశాడా?



ఒకరి కోసం రెడీ చేసిన భారీ ప్రాజెక్ట్‌లు చేతులు మారి మిగతా హీరోలకు బ్లాక్ బస్టర్లని అందించడమే కాకుండా సరికొత్త స్టార్ డమ్‌ని తెచ్చి పెట్టాయి. సూపర్ స్టార్ కృష్ణ చేయాల్సిన 'ఖైదీ' చివరికి మెగాస్టార్ చిరంజీవి చేతికి వెళ్లడం..ఆ సినిమాతో చిరు కెరీర్ బ్లాక్ బస్టర్‌ని దక్కించుకోవడమే కాకుండా సుప్రీమ్ హీరోగా మాస్ ఇమేజ్‌ని సొంతం చేసుకోవడం.. ఆ తరువాత హీరోగా టాలీవుడ్‌లో చక్రం తిప్పడం తెలిసిందే. అలా ఓ హీరో కోసం అనుకున్న కథలు చేతులు మారి బ్లాక్ బస్టర్లుగా మారినవి చాలనే ఉన్నాయి. అల్లు అర్జున్‌కు పాన్ ఇండియా క్రేజ్‌ని తెచ్చి పెట్టిన 'పుష్ప' మూవీని ముందు సుకుమార్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో చేయాలనుకోవడం తెలిసిందే. స్టోరీ, హీరో క్యారెక్టరైజేషన్, హీరో వేషధారణ, లుంగీలో ఊరమాస్ గెటప్‌లో కనిపించడానికి ఇష్టపడని మహేష్ 'పుష్ప' ప్రాజెక్ట్‌ని రిజెక్ట్ చేయడం..ఆ వెంటనే అదే ప్రాజెక్ట్‌ని అల్లు అర్జున్‌కు సుకుమార్ చెప్పి తెరకెక్కించడం..అది కాస్తా పాన్ ఇండియా బ్లాక్ బస్టర్‌గా నిలవడం తెలిసిందే. రెండవ భాగం కూడా ఇటీవల విడుదలై వరల్డ్ వైడ్‌గా బ్లాక్ బస్టర్ గా నిలవడమే కాకుండా బన్నీకి తిరుగులేని గుర్తింపుని తెచ్చి పెట్టింది. అసలు విషయమేంటంటే దీంతో మహేష్ తప్పు చేశాడని, తను చేయాల్సిందని ఫ్యాన్స్ ఫీలయ్యారు. ఇప్పుడు 'పెద్ది' విషయంలోనూ ఎన్టీఆర్ ఈ ప్రాజెక్ట్‌ని రిజెక్ట్ చేసి తప్పు చేశాడని ఫీలవడం ఖాయం అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. సాన బుచ్చిబాబు డైరెక్షన్‌లో 'పెద్ది' మూవీని రామ్ చరణ్ చేస్తున్న విషయం తెలిసిందే. శ్రీరామనవమి సందర్భంగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. చరణ్ మాస్ లుక్, ఉత్తరాంధ్ర యాస ఫ్యాన్స్‌ని సర్‌ప్రైజ్ చేయడమే కాకుండా పూనకాలు తెప్పించింది. గ్లింప్స్ రిలీజైన 24 గంటల్లోనే 30 మిలియన్ ప్లస్ వ్యూస్‌ని రాబట్టి రికార్డు సృష్టించింది. 18 గంటల్లోనే 'పెద్ది' ఈ ఫీట్‌ని సాధించడంతో మెగా అభిమానులు సోషల్ మీడియా వేదికగా సంబరాలు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమా గ్లింప్స్‌కు లభిస్తున్న ఆదరణపై నెట్టింట చర్చ జరుగుతోంది. ఎన్టీఆర్ ఈ ప్రాజెక్ట్‌ని రిజెక్ట్ చేసి తప్పు చేశాడని అంతా కామెంట్‌లు చేస్తున్నారు. ముందు ఈ ప్రాజెక్ట్‌ని దర్శకుడు బుచ్చిబాబు యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో చేయాలనుకున్నారు. స్టోరీ కూడా నెరేట్ చేశారు.కానీ ఎందుకు ఎన్టీఆర్‌కు ఈ ప్రాజెక్ట్ నచ్చలేదు. తను తిరస్కరించడంతో ఇదే ప్రాజెక్ట్‌ని రామ్ చరణ్‌కు చెప్పడం, ఆయన వెంటనే అంగీకరించడంతో ఫైనల్‌గా 'పెద్ది' పట్టాలెక్కింది. వచ్చే ఏడాది మార్చి 27న అత్యంత భారీ స్థాయిలో రిలీజ్‌కు రెడీ అవుతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి విజయాన్ని దక్కించుకుని భారీ వసూళ్లని రాబడితే 'పుష్ప' విషయంలో మహేష్‌లా 'పెద్ది' విషయంలో ఎన్టీఆర్ తప్పు చేసినట్టుగా భావించే అవకాశం ఉంది.


## ఈ వారం 5 ఇండస్ట్రీల నుంచి 5 సినిమాలు..

సమ్మర్ మొదలైందంటే సినీ ఇండస్ట్రీకి పండగే. పిల్లలకు సెలవులుంటాయి కాబట్టి ఆడియన్స్ ఫ్యామిలీలతో సినిమాలకు వస్తారని భావిస్తూ తమ సినిమాలను రిలీజ్ చేస్తుంటారు దర్శకనిర్మాతలు. అయితే ప్రతీసారీ సమ్మర్ లో పెద్ద సినిమాలు ఎక్కువగా రిలీజవుతుంటాయి. ప్రతీ ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది భారీ సినిమాలు పెద్ద మొత్తంలో రిలీజ్ అవడం లేదు. ఏప్రిల్ ఫస్ట్ వీక్ లో మొత్తం చిన్న సినిమాలే రిలీజయ్యాయి. గత వారం రిలీజుల్లో ఒక్క పెద్ద హీరో సినిమా కూడా లేదు. అయితే ఈ వారం ఆ లోటు తీరేలా పలు స్టార్ హీరోల సినిమాలు రిలీజ్ కు రెడీ అయ్యాయి. ఐదు భాషల నుంచి ఐదు సినిమాలు ఏప్రిల్ 10న క్లాష్ అవుతున్నాయి. మరి ఆ సినిమాలేంటి? వాటికి సంబంధించిన వివరాలేంటో తెలుసుకుందాం. గుడ్ బ్యాడ్ అగ్లీ: అజిత్, త్రిష హీరోహీరోయిన్లుగా అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా ఏప్రిల్ 10న రిలీజ్ కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించిన ఈ సినిమా ఆపదలో ఉన్న కొడుకుని సేవ్ చేయడానికి రిటైర్డ్ గ్యాంగ్‌స్టర్ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడనే పాయింట్ తో తెరకెక్కింది. యాక్షన్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా తెలుగులో కూడా రిలీజవుతోంది.బాలీవుడ్ హీరో సన్నీ డియోల్ హీరోగా టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా జాట్. రెజీనా, సయామీ ఖేర్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. తీర ప్రాంతంలో ఉంటూ అక్కడి ప్రజల్ని శాసించే విలన్ కు హీరో ఎలా బుద్ధి చెప్పాడనే నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా కూడా తెలుగులో రిలీజ్ అవుతోంది. జాక్: టిల్లూ స్క్వేర్ బ్లాక్ బస్టర్ తర్వాత సిద్దూ జొన్నలగడ్డ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వస్తోన్న సినిమా జాక్. ఏప్రిల్ 10వ తేదీన రిలీజ్ కానున్న ఈ సినిమాలో బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటిస్తోంది.: యాంకర్ ప్రదీప్ హీరోగా చేస్తున్న రెండో సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. దీపిక పిల్లి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు నితిన్- భరత్ దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 11న ఈ సినిమా రిలీజ్ కానుంది. కౌసల్య తనయ రాఘవ: రాజేష్, శ్రావణి శెట్టి జంటగా స్వామి పట్నాయక్ దర్శకత్వంలో తెరకెక్కిన కౌసల్య తనయ రాఘవ. ఏప్రిల్ 11న రిలీజ్ కానున్న ఈ సినిమా రాముడు, రావణుడు కాన్సెప్ట్ తో తెరకెక్కిందని సినిమాకు అదే మెయిన్ హైలైట్ గా నిలవనుందని యూనిట్ వర్గాలు ముందు నుంచి చెప్పుకొస్తున్నాయి. వీటితో పాటూ మలయాళంలో మమ్ముట్టి హీరోగా డినో డెన్నిస్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ బజూక ఏప్రిల్ 10న రిలీజ్ కానుండగా, గురుప్రీత్- గిప్పీ గ్రేవాల్ లీడ్ రోల్స్ లో రూపొందిన అకాల్ సినిమా ఏప్రిల్ 10వ వ తేదీన పంజాబీ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది. బాలీవుడ్ నుంచి మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన పూలే సినిమా ఏప్రిల్ 11న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. మరి ఇన్ని సినిమాల్లో బాక్సాఫీస్ వద్ద ఏయే సినిమాలు గట్టెక్కుతాయో చూడాలి.



## బీచ్ లో విజయ్.. రష్మిక ఎక్కడని క్వశ్చన్స్.. ఇంకెప్పుడు చెప్తారో?

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న కొంతకాలంగా రిలేషన్ షిప్ లో ఉన్నారని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. సోషల్ మీడియాతోపాటు సినీ వర్గాల్లో ఎప్పటికప్పుడు ఆ విషయంపై చర్చ జరుగుతూనే ఉంటుంది. కానీ ఇప్పటి వరకు ఇద్దరిలో ఎవరూ కూడా లవ్ మ్యాటర్ పై క్లారిటీ ఇవ్వడం లేదు. కానీ నెటిజన్లు, ఫ్యాన్స్ అంతా ఫుల్ గా ఫిక్సయిపోయారు. ఎందుకంటే పండుగలన్నీ ఇద్దరూ కలిపి సెలబ్రేట్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. స్పెషల్ అకేషన్స్ కు వెకేషన్స్ కూడా ఎప్పటికప్పుడు వెళ్తున్నారు. కానీ కలిసి వెళ్తున్నట్టు చెప్పడం లేదు. పిక్స్ కూడా కలిసి దిగినవి పెట్టడం లేదు. అయినా అందరికీ క్లియర్ గా తెలిసిపోతుంది. రీసెంట్ గా రష్మిక తన బర్త్ డే సందర్భంగా వెకేషన్ కు వెళ్లారు. బీచ్.. సాండ్.. సన్ సెట్స్.. అంటూ కొన్ని పిక్స్ ను షేర్ చేయగా.. అవి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. దీంతో నెటిజన్లు.. విజయ్ దేవరకొండ ఎక్కడ అని అంతా కామెంట్లు పెట్టారు. ఇంతలో విజయ్ రీసెంట్ గా బీచ్ లో దిగిన పిక్స్ ను షేర్ చేశారు. కాటన్ బ్యాగీ దుస్తుల్లో గుర్రంపై షికారు చేస్తూ కనిపించిన విజయ్ పిక్స్.. సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వస్తోంది. అయితే ఇప్పుడు రష్మిక ఎక్కడ ఉంది బ్రో అని క్వశ్చన్ చేస్తున్నారు. అదే సమయంలో ఇద్దరూ కలిసే వెకేషన్ కు వెళ్లినట్లు తెలుస్తుందని.. బ్యాక్ గ్రౌండ్ సేమ్ ఒకేలా ఉందని కామెంట్లు పెడుతున్నారు. ఈసారి విడివిడిగా వెళ్లినట్లు తెలుస్తోంది. రష్మిక ఎయిర్ పోర్ట్ లో కనిపించిన ముందు రోజు.. విజయ్ విమానాశ్రయంలో కనిపించారు. దీంతో ఒమన్ కు విజయ్ వెళ్లిన తర్వాత.. రష్మిక వెళ్లినట్లు సమాచారం. మొత్తానికి ఇద్దరూ ఒకే చోట ఉన్నారని.. రిలేషన్ షిప్ లో ఉండడం పక్కా అని చెబుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్ డమ్ మూవీ చేస్తున్నారు. పాన్ ఇండియా హిట్ కొట్టాలని చూస్తున్నారు. ఆ తర్వాత రెండు సినిమాలను లైన్లో పెట్టేశారు. మరోవైపు, సికందర్ మూవీతో రీసెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన రష్మిక.. ఇప్పుడు మరిన్ని చిత్రాలతో బిజీగా ఉన్నారు. మరి విజయ్, రష్మిక తన అప్ కమింగ్ మూవీస్ తో ఎలాంటి హిట్స్ కొడతారో వేచి చూడాలి.



# సన్నబియ్యం పంపిణీతో పేదల ఇంట్లో పండగ

కమాన్ పూర్ ఏప్రిల్ 7, రామగిరి మండలంలోని సుందిల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ పథకం ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డికి,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు,గ్రామస్థులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ....

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశ చరిత్రలోనే కానీ విని ఎరగని రీతిలో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కుటుంబాల కోసం తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించడం జరిగిందని వారు గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకమైనటువంటి ప్రధాన పాత్ర పోషించినటువంటి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్గా దుద్దిల్ల శ్రీధర్ బాబు ఉండి ఈ పథకాలను లబ్ధిదారులకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేసినటువంటి శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజులలో మేనిఫెస్టోలో పెట్టినటువంటి హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నారని వారన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలలో 500 గ్యాస్ సిలిండర్,ఉచిత మహిళ బస్సు,ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పెంపు,జాబ్ క్యాలెండర్లో శ్రీధర్ బాబు చేసినటువంటి కృషి అమూల్యమైనదని వారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ కృష్ణ స్వామి,ఉపాధ్యక్షుడు రేకుంట్ల రవి,అసెంబ్లీ యూత్ ప్రధాన కార్యదర్శి గడ్డం సదానందం, ఎన్ ఎస్ యూ ఐ నాయకుడు ఈగ ప్రశాంత్, కమాన్ పూర్ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ పాపి రెడ్డి,మాజీ ఎంపిటిసి ఉట్ల గోపాల్ రెడ్డి,గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముస్కుల నరేందర్ రెడ్డి,గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్,కోరకొప్పుల లక్ష్మణ్ గౌడ్, రేషన్ డీలర్ ఉట్ల రాజిరెడ్డి మరియు గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# తమ తల్లిదండ్రుల స్మారకార్థం చలివేంద్రం ప్రారంభం

రామగుండం ఏప్రిల్ 7, రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రమేష్ నగర్ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద ఆదివారం కాకతీయ నగర్ దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ట్రాఫిక్ సిఐ బి. రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. నిర్వాహకులను సిఐ అభినందించారు.అనంతరం నిర్వాహకులు సతీష్ రావు మాట్లాడుతూ తన తల్లిదండ్రులు నారదాసు ప్రతిభారాణి- సురేందర్రావు స్మారకార్థం ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేసి ఇక్కడి ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు, వాహనదారులకు దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ఆటో యూనియన్ సహకారంతో ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ నగర్ చౌరస్తా అడ్డా ఆటో డ్రైవర్లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# భార్య చేతిలో కాంట్రాక్టర్ హతం

ఖమ్మంఏప్రిల్ 7, (ఖమ్మం నగరంలోని నేతాజీ నగర్ లో నివాసం ఉంటున్న కాంట్రాక్టర్ కాసాని రవి ప్రసాద్ భార్య చేతిలో హతమయ్యాడు. ఆదివారం అర్ధరాత్రి రవి ప్రసాద్ భార్య లావణ్య మధ్య ఘర్షణ జరిగింది. లావణ్య రవి ప్రసాద్ ను నెట్టడంతో గోడకు తగిలి బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహం ను ఖమ్మం ప్రభుత్వ మార్చురీకి తరలించారు.

# కల్తీ మద్యంపై పోలీసుల దాడులు

నల్గొండ ఏప్రిల్ 7, (నల్గొండ జిల్లా చండూర్ ప్రాంతంలో కల్తీ మద్యం మాఫియా రెచ్చిపోయింది. ప్రజలు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఓ గ్యాంగ్ కు చెక్ పెట్టేందుకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో, చండూర్, నాంపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్లోనే ఈ భారీ కల్తీ మద్యం ముఠా గుట్టు రట్టయింది. కల్తీ మద్యం సేవించి ఆసుపత్రి పాలైన బాధితులు, ఈ మద్యాన్ని తయారు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ముఠా సభ్యుల కాల్ డేటా వివరాల్లో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ ముఠాకు రాజకీయ నాయకులతో సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.జిల్లాలో వెలుగులోకొచ్చిన ఈ కల్తీ మద్యం తయారీకి బెంగళూరుకు చెందిన శ్రీనివాస్ గౌడ్ నేతృత్వం వహించాడు. నలుగురు ఏజెంట్లు, డ్రైవర్లను ఉపయోగించి, కోళ్ల ఫారాల్లో స్పిరిట్ నిల్వ చేసి, అక్కడి నుండి స్థానికంగా సరఫరా చేయాలని ఈ ముఠా పన్నాగం పన్నింది. ఈ కోళ్ళ ఫారం యజమాని కూడా ఈ నేరంలో భాగస్వామిగా ఉన్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. స్వాధీనం చేసుకున్న స్పిరిట్ బాటిల్లను, మద్యం శాంపిల్స్ను ల్యాబ్ పరీక్షలకు పంపించారు. ఈ మద్యం తాగడం వల్ల కలిగే నష్టాలపై వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## -ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ శ్రావణి.

మంథని ఏప్రిల్ 7, ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎంఎల్ హెచ్ పి డాక్టర్ ఆర్ శ్రావణి, ఏఎన్ఎం పి.శ్వేతలు సూచించారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంథని మండలంలోని గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సృజన్ ఆదేశాల మేరకు ఎంఎల్ హెచ్ పి డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధులు, నవజాత శిశువులు, వివిధ వ్యాధులు, మానసిక ఆరోగ్య సమస్యలు,వాటి నివారణ-సంరక్షణ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి వాటిని దూరంగా పారదోలాలన్నారు.వేసవి కాలంలో వడగాలులు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, ఆరోగ్యంగా ఉండాలని, వ్యక్తిగత శుభత పాటించాలని,శారీరక ఆరోగ్యంతో ఉండాలని వారు సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మంథని ఆరోగ్య ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో బిపి,షుగర్, లెప్రసీ,టిబి,వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఆర్ సంధ్యారాణి,డి.రమ,బి రాధ, ఆర్ల స్వరూపరాణి, బి.అనురాధ,బి.రేవతి తదితరులు పాల్గొన్నారు.

# 11న అంగరంగ వైభవంగా.. కోదండరాముడి కళ్యాణోత్సవ ఏర్పాట్లు

కడప(విజయ సారథి):అత్యంత ప్రాచీన విశిష్టత ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కళ్యానోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు.. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి ఎస్. సవిత లు సంయుక్తంగా పేర్కొన్నారు.సోమవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో... జిల్లా కలెక్టర్ స. శ్రీధర్ చెరుకురి, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, టిటిడి విజిలెన్స్ ఎస్పీ విష్ణువర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్ధేశం చేశారు.× × ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన సీతారాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందని, అందుకు సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి ఆలయంలో.. ఆగమ శాస్త్ర ప్రకారం, శాస్త్రోక్తంగా పూజా కైంకర్యాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ దీప దీప నైవేద్యాలు నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందుకే.. ప్రతి ఆలయంలో దేదీప్యమానంగా పూజలు అందుతున్నాయన్నారు. 12 కెటగిరీలకు చెందిన 121 గ్యాలరీలలోకి వచ్చే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్న ప్రసాదాలు మంచి అంద చేయడం జరిగిందన్నారు. ప్రజా భద్రత కోసం సుమారు 150 కి పైగా సిసి కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.మంత్రి సవిత మాట్లాడుతూ... ముఖ్యంగా కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ×× జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. అన్ని ఏర్పాట్లు సంసిద్ధం చేశామన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ×× జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టిటిడి విజిలెన్స్ ఎస్పీ హర్షవర్ధన్ రాజులు మాట్లాడుతూ.. టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా

## టిటిడి, జిల్లా అధికారుల సమావేశంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సవిత

## అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కూడా కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేసేందుకు టిటిడి విజిలెన్స్డ సెక్యూరిటీ అధికారులు సంపూర్ణ సహకారాలు అందించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా.. ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల వద్ద ప్రత్యేక పోలీసు భద్రతా సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. వాహనల ద్వారా వచ్చే భక్తులకు, బస్సుల ద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ×× టీటీడీ జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ.. టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా.. ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు.× ఆలయ దర్శనం, కళ్యాణ వేదిక పరిశీలన :అంతకు మునుపు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి సమవుతా, రాష్ట్ర రవాణా శాఖామంత్రులు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు.. ఒంటిమిట్ట కోదండరామస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను వారు పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా అపరిశీలించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కడప, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య, టిటిడి డిప్యూటీ ఈవో నటేష్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, ఐడిపీఆర్ పిఆర్వోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ఉష్ణోగ్రతలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## :జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల(విజయ సారథి):ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ రాము నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, నంద్యాల ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, జిల్లా ఇన్చార్జి వైద్య విధాన పరిషత్ కో-ఆర్డినేటర్ డాక్టర్ లలిత, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, డిఎఫ్ఓ సమ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి కాలంలో తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలని, సాధ్యమైనంత వరకు ఎండ వేళల్లో అనగా ఉ.10 నుండి సా.4 గం.ల నాలుగు వరకు ఇంటిపట్టున ఉండాలని, తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా రుమాలు వంటివి తీసుకువెళ్లాలని ఇంటి నుంచి బయటకు వెళ్ళేటప్పుడు ఒక గ్లాసు మంచినీరు త్రాగాలని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే చల్లటి నిమ్మరసం లేదా కొబ్బరినీరు లేదా చల్లటి నీరు త్రాగాలని, ఎక్కువగా ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్ కలిపిన నీటిని మరియు ఓఆర్ఎస్ ద్రావణన్ని తాగాలని, మంచినీరు ఎక్కువసార్లు రోజుల్లో కనీసం 15 గ్లాసులు నీరు తాగాలని, వడదెబ్బ సమస్యలు ఏర్పడినచో దగ్గర్లో ఉన్న వైద్యులను వెంటనే సంప్రదించి ప్రాథమిక చికిత్స చేసి ప్రాణాపాయం లేకుండా కాపాడుకోవచ్చునని వివరించారు.అదే విధంగా వేసవి కాలంలో చేయకూడదని పనులు కూడా పూర్తిగా తెలుసుకోవాలని అందులో ముఖ్యంగా నలుపు రంగు దుస్తులు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదని, ఎండ తీవ్రత, వేడి గాలులు ఉన్న సమయంలో చిన్నపిల్లలు ఆటలు ఆడుకోరాదని, మాంసాహారాన్ని, మద్యపానాన్ని మానేయాలని, వడదెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవకూడదని, ఎండలో నుంచి వచ్చిన వెంటనే తీపి మరియు తేనపదార్థము తీసుకోకూడదని తెలిపారు.అనంతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కరపత్రాలను, ?బ్యానర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు




# ట్రంప్ కు వ్యతిరేకంగా అమెరికన్ల నిరసన..

వాషింగ్టన్ డీసీలో రోడ్లపైకి వేలాదిగా జనం మొత్తం 50 రాష్ట్రాల నుంచి తరలివచ్చిన అమెరికన్లుట్రంప్ నిర్ణయాలతో దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళనఅమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా వేలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారు. ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 50 రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ ఆందోళనలలో పాల్గొన్నారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాక జరిగిన అతిపెద్ద నిరసన కార్యక్రమం ఇదేనని అక్కడి రాజకీయ వర్గాలు తెలిపాయి. ముందుచూపు లేకుండా ట్రంప్, మస్క్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల వాణిజ్య యుద్ధాలు జరుగుతాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తూ మస్క్ తీసుకున్న నిర్ణయంపైనా నిరసన వ్యక్తం చేశారు. 'హ్యాండ్స్ ఆఫ్!' పేరుతో దేశవ్యాప్తంగా 1,200 పైగా ప్రదేశాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. 'ట్రంప్ గో బ్యాక్', 'హాండ్స్ ఆఫ్ డెమోక్రసీ', 'మస్క్ వాస్ నాట్ ఎలెక్టెడ్' వంటి నినాదాలతో వాషింగ్టన్ డీసీ, న్యూయార్క్, చికాగో, మయామి వంటి నగరాల్లోని స్టేట్ క్యాపిటల్ భవనాలు, ఫెడరల్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తున్నారు. అధ్యక్షుడు ట్రంప్ అమలు చేస్తున్న వలస వ్యతిరేక విధానాలు, టారిఫ్ ల విధింపు, మస్క్ చేతిలో ప్రభుత్వ డేటా గోప్యతపై ప్రజలు తమ ఆందోళనలను కేంద్రీకరించారు.

# దేశంలోని మొత్తం బ్యాంకు ఖాతాల్లో మహిళల పేరిట 39.2శాతం అకౌంట్స్

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 7భారతదేశంలోని మొత్తం బ్యాంకు ఖాతాల్లో 39.2శాతం అకౌంట్స్ మహిళల పేరిట ఉన్నాయి. ఇందులో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. పట్టణ మహిళల కంటే గ్రామీణ ప్రాంతాల మహిళల సంఖ్యే ఎక్కువగా ఉన్నది. 42.2శాతం బ్యాంకు ఖాతాలు గ్రామీణ మహిళల పేరిట ఉన్నాయి. విషయాన్ని గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా 2024': సెలెక్టెడ్ ఇండికేటర్స్ అండ్ డేటా పేరుతో నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక భారత్లో లింగ ప్రాతిపదికన సమగ్ర చిత్రాన్ని చూపించింది. ఇందులో జనాభా, విద్య, ఆరోగ్యం, ఆర్థిక భాగస్వామ్యం, నిర్ణయాలు తీసుకోవడం వంటివాటికి సంబంధించిన సమగ్ర డేటా ఉన్నది. ఈ గణాంకాలను వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాల నుంచి సేకరించారు. ఈ డేటా ప్రకారం.. బ్యాంకు డిపాజిట్లలో మహిళల వాటా 39.7శాతంగా ఉన్నది. గ్రామీణ భారతదేశంలోని వారి భాగస్వామ్యం అత్యధికంగా ఉన్నది. ఇక్కడ ప్రతి రెండు ఖాతాల్లోదాదాపు ఒకటి మహిళ పేరుతో ఉంది. ఇంకా విశేషమేంటంటే.. బ్యాంకు ఖాతాల్లో మహిళల భాగస్వామ్యం గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికం. ఇక్కడ ఖాతాదారుల్లో వారి వాటా 42.2శాతంగా ఉన్నది.డీమ్యాట్ ఖాతాలలో మహిళల భాగస్వామ్యం..నివేదిక ప్రకారం.. స్టాక్ మార్కెట్పై మహిళలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. తద్వారా డీమ్యాట్ ఖాతాల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. 31 మార్చి 2021 నుంచి 30 నవంబర్ 2024 మధ్య డీమ్యాట్ ఖాతాలు 3.326 కోట్ల నుంచి 14.302 కోట్లకు పెరిగాయి. అంటే దాదాపు నాలుగు రెట్లు పెరుగుదల నమోదైంది. ఇప్పటికీ పురుషుల డీమ్యాట్ ఖాతాల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ.. మహిళల భాగస్వామ్యం రోజురోజుకు పెరుగుతూ వస్తున్నది. 2021లో పురుషుల ఖాతాల సంఖ్య 2.659 కోట్లుగా ఉండగా.. 2024లో ఇది 11.531 కోట్లకు పెరిగింది.

# మామిడాడలో గ్రామంలో ఆక్వా జోన్ గ్రామసభ




కాకినాడ(విజయ సారథి): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చే పంట పొలాలను ఆక్వా జోన్లుగా మార్చుకోవచ్చునని జగ్గంపేట ఫిషరీస్ ఇన్స్పెక్టర్ కె. రామకృష్ణ తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం నుండి కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మామిడాడ, సీతానగరం, కాండ్రేగుల, ఇర్రిపాక గ్రామాల్లో ఆయాగ్రామ పంచాయతీల వద్ద రైతులతో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజపూడి పిసిరీస్ అసిస్టెంట్ ఎస్. పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి తమ పొలాలు ఆక్వా జోన్లుగా మార్చుకుంటే రైతులకు మరిన్ని రాయితీలు పొందవచ్చునని అన్నారు. గ్రామాల్లోని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మామిడాడ సర్పంచ్ కర్రీ సూర్యకుమారి, పంచాయతీ కార్యదర్శి ఏ. శేషగిరిరావు, వీఆర్వో జాన్ బాబు, కె. విజయకుమార్ మరియు రైతుల తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాలు తీసుకున్న వారికి రెపో రేటు తగ్గింపు




కోడుమూరు(విజయ సారథి): వర్కూరు గ్రామం లో సోమవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో, సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో, ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ కొమ్ము పాలెం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు మేనేజర్ షేక్ మునీర్ అహ్మద్, మరియు బి వరలక్ష్మి పాల్గొన్నారు.డిపాజిటర్లు 10 సంవత్సరాల తర్వాత మరిచిపోయిన డబ్బులు తిరిగి వారికి చెల్లించడానికి , రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ,తీసుకున్న నిర్ణయాలు అమలుపరచడంలో భాగంగా ఖాతాదారులు అన్క్లెమేడ్ డిపాజిట్లను తిరిగి పొందే విధంగా ఈ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మరియు బ్యాంకు రుణాలు తీసుకున్న వారికి రెపోరెట్లు తగ్గింపు చర్యలు కూడా ఫిబ్రవరి 2025 నుండి ఆర్బిఐ రుణాలు తీసుకున్న వారికి 6.50% నుండి 6.25% తగ్గించింది. ఇప్పుడు మరో నీ.25% తగ్గించి, 6% కు చేర్చే అవకాశం ఉంది. ద్రవ్యల్బనం తగ్గుదల రాబోయే నెలలలో ద్రవ్యాల్భణం 4%పర్సెంట్ కంటే తక్కువగా ఉంటుందని అంచనా, ఇవి ఆర్బిఐ కి వడ్డీ రేట్లు తగ్గించడానికి అవకాశం కల్పిస్తుంది. రుణాలపై ప్రభావం రెపోరెట్లు తగ్గితే బ్యాంకులు హోమ్ లోన్లు వ్యక్తిగత రుణాలు మరియు వాహన రుణాల వడ్డీ రేట్లు తగ్గించవచ్చు. ఇది కొత్త రుణాలు తీసుకునే వారికి మరియు ఇప్పటికే ఉన్న రుణాలపై ఈఎంఐ చెల్లించే వారికి ఉపయోగపడుతుంది. అర్ధ వ్యవస్థపై ప్రభావం తక్కువ వడ్డీ రేట్లు ఆర్థికవృద్ధిని ప్రోత్సహించగలవు, ఆర్బిఐ రెపోరేట్లను మరింత తగ్గిస్తే రుణదారులకు వడ్డీ భారం తగ్గుతుంది ఇది గృహ రుణాలు మరియు ఇతర రుణాలను మరింత సులభతరం చేస్తుంది. అయితే ఈ మార్పు ఎప్పుడు, గో ఇన్ టు ఎఫెక్ట్ ,అవుతుందో మరియు బ్యాంకులో ఎంత వేగంగా వడ్డీ రేట్లు సవరిస్తారు అనేది గమనించాల్సి అంశం. కొత్త లోన్ల కొరకు ఆన్లైన్ మెథడ్ లేదా ఉద్య మిత్ర పోర్టల్ ను విజిట్ చేయండి.

# బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు విషయంలో నిర్లక్ష్యం తగదు

## అర్హులైన బీసీ లబ్ధిదారులకు తక్షణమే కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి

మంత్రాలయం(విజయ సారథి):బిఎస్ఎస్ జిల్లా కార్యదర్శి బోయ విజయ ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని మంత్రాలయం ఈఓఆర్డి ప్రభావతి కి గ్రీవెన్స్ లో రిప్రజెంటేషన్ సమర్పించారు ఈ కార్యక్రమానికి వచ్చిన స్టేట్ ప్రెసిడెంట్ రామతీర్థం అమ్రేష్ మాట్లాడుతూ ఉన్నత విద్యలు చదువుకొని బిజినెస్ లో నైపుణ్యం ఉన్న ఎంతోమంది యువత బీసీ కార్పొరేషన్ రుణాలు ద్వారా ఆర్థిక లబ్ధి పొందాలని అప్లై చేసుకుని నేటికీ మూడు నెలలు అవుతున్న ఇంతవరకు ఎంపీడీవో కార్యాలయం నుండి ఫైలు



కదలకపోవడం చాలా దారుణం అన్నారు. మంత్రాలయంలో ఎంపీడీవో వ్యవస్థ పనిచేస్తుందో లేదో అర్థం కాదన్నారు, తక్షణమే అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకులకు రేఫర్ చేయాలన్నారు.లేని పక్షంలో బిఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎస్ కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యులు దేవపుత్ర, నరసింహస్వామి, రామకృష్ణ, బోయ రామాంజనేయులు, శివరాముడు, రాధమ్మ, బి రంగన్న ,తిమ్మప్ప, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతి కోసమే పల్లె పండుగ కార్యక్రమం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

## 2కోట్ల70 లక్షలతో నిర్మించిన రోడ్లను ప్రారంభించిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లాకిర్లంపూడి మండలంలోని జగపతినగరం గ్రామపంచాయతీ పరిధిలోని జగపతినగరం, కిర్లంపూడి, చిల్లంగి, గెద్దనాపల్లి, వేలంక గ్రామాల్లో రెండు కోట్ల 70లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సోమవారం ప్రారంభించారు. రోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన జ్యోతుల నెహ్రూకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే రోడ్లు నిర్మాణం కీలకమని, ప్రణాళిక బద్ధంగా మండలంలో అభివృద్ధిని చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని రోడ్లను, డ్రైన్లను నిర్మించుకొని జగపతినగరం పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రభుత్వం వచ్చిన పది మాసాలలోనే దాదాపు 70 కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాన్ని నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వంలో కనీసం 7 కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. మరల సోమవారం సాయంత్రం గెద్దనాపల్లి, వేలంక గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గెద్దనాపల్లి గ్రామానికి అదనంగా ఒక కోటి 85 లక్షలతో రూపాయలతో త్వరలో సిసి రోడ్లు, సిమెంట్ డ్రైనేజీ పనులు చేపడతామన్నారు. ఈ గ్రామంలో సిమెంట్ రోడ్డు అని డ్రైన్లు గాని లేవన్న కొరత ఉండదన్నారు. అలాగే గెద్దనాపల్లి గ్రామంలో 20 లక్షలు, వేలంక గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రారంభించారు. మరోవైపు సంక్షే మంలో భాగంగా పెన్షన్లను పెంచి ఇవ్వడం జరుగు తుందని, ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని, వచ్చే ఏడాది పాఠశాల తరగతులు ప్రారంభం కాగానే ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పేరిట ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మంది తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం ద్వారా పథకాన్ని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా చిన్న బాబు, కిర్లంపూ డిమండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, తూము కుమార్, కుర్ల చిన బాబు, కాళ్ల వెంకటేష్, గెద్దనాపల్లి మా జీ ఎంపీటీసీ బీసెట్టి సూరిబాబు, సీనియర్ టిడిపి నాయకుడు గుడాల చిట్టిబాబు, ఎల్లపు దొరబాబు, ఎండిఓ హరికృష్ణ, జగ్గంపేట పంచాయతీరాజ్ డిఇ ఉమా శంకర్, జేఈ నారాయణ, ఏపిఎం వేదకుమారి, కూటమి నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పులిమేరు లో 118వ బాబు జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



.కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా పెద్దాపురంమండలం పులిమేరు గ్రామంలో118 వ బాబు జగజ్జీవన్ రావ్ జయంతిసందర్భంగా శనివారం పెద్దాపురం నియోజవర్గం సిపిఐ ఎంఎల్ పార్టీ అధ్యక్షులు పలివెల లోకేష్ ఆధ్వర్యంలో సిపి ఐఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మరియు కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి లు ముఖ్యఅతిథులుగా పాల్గొని గ్రామంలో ముందుగా బాబు జగజ్జీవన్ రావ్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ తుమ్మల నానిబాబు మరియు జగజ్జీవన్ రావ్ యూత్ సభ్యులు మరియు కమిటీ సభ్యులు మహిళలు జగజ్జీవన్ రావ్ విగ్రహానికి పూలదండలు నివాళులర్పించారు. అనంతరం సిపిఐ ఎంఎపార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రావు జయంతికి రావడం చాలా ఆనందంగా ఉందని ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాల పరిధి గ్రామాల్లో కాకుండా ఈ గ్రామంలో కూడా బడుగు బలహీన వర్గాలకు ఎటువంటి కష్టం వచ్చిన తమ పార్టీ తరపున సమస్యలపై ఎదుర్కొని పోరాటం చేస్తామని అన్నారు. జగజ్జీవన్ రావు భారత దేశానికి ఎన్నో సేవలు చేశారని ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు అందరూ చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గ్రామంలో జగజ్జీవన్ రావు కమిటీ సభ్యులకు 55 వేల రూపాయల విరాళాన్ని ఈ సందర్భంగా అందజేశారు. అంతేకాకుండా గ్రామంలో బస్సు షెల్టర్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, మహిళా అధ్యక్షురాలుపలివెల జ్యోతి, పులిమేరు జగజ్జీవన్ రావ్ యువజన సంఘం సభ్యులు, మహిళలు సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంగా అర్జీదారుని ఇంటికెళ్లి ఫీడ్బ్యాక్ తీసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం(విజయ సారథి): అనంతపురం పట్టణంలోని 41వ వార్డులోని యువజన నగర్ లో అర్జీదారుడు సాయి సంపత్ కుమార్ ఇంటికి వెళ్లి పిజిఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఫీడ్బ్యాక్ తీసుకొన్నారు. ఈ సందర్భంగా మీ సమస్య తొందరగా పరిష్కరించారా లేదా, అధికారుల ప్రవర్తన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అర్జీదారుడు మాట్లాడుతూ సమస్యను పరిష్కరిస్తూ ఎండాస్మెంట్ ఇచ్చారు, కానీ ఇంకా తొందరగా పరిష్కరించి ఉంటే బాగుండున్నారు. స్థానిక సమస్యలు డ్రైనేజీపై కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పిజిఆర్ఎస్ సర్వేపై జిల్లా కలెక్టర్ ఎంప్లాయ్ మొబైల్ యాప్ నందు వివిధ సర్వేలు వర్క్ ఫ్రం హోం, అప్డేట్ ఈకైవేసి, అప్డేట్ మొబైల్ నెంబర్, రైస్ కార్డు ఈకైవేసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, వీఆర్వో పద్మజ, వెల్ఫేర్ సెక్రెటరీ విమల పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులతో సమావేశం

రుద్రవరం ఏప్రిల్ 07:ఆళ్లగడ్డ డివిజన్ మండల కేంద్రం రుద్రవరం లోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో పకృతి వ్యవసాయ కన్వర్జెన్సీ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి సుమతి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళిక గురించి రైతులందరూ పకృతి వ్యవసాయం చేయాలి రైతులకు ఉన్న పొలంలను ఈ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో ఎంటర్ చేపించుకోవాలి ఖరీఫ్లో పంట వేసే ముందర పిఎండిఎస్ వేసుకోవాలి ఈ వార్షిక ప్రణాళిక కు అన్ని డిపార్ట్మెంట్స్ సహకరించాలని కోరారు. ఏపీఎం మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి ఒక్క ఎస్ హెచ్ జి సభ్యురాలు ఎంటర్ చేపించుకోవాలి వారికున్న పొలం వివరాలను నమోదు చేసుకొని ప్రతి ఒక్కరూ పకృతి వ్యవసాయం చేయాలని చెప్పడం జరిగింది మరియు ప్రతి ఒక్కరు కిచెన్ గార్డెన్లో వేసుకుని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను తినాలని చెప్పడం జరిగింది. రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ కన్వర్జేషన్ మీటింగ్లో ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ సహకరించాలి వారికి రైతుల వివరాలను మరియు ఎస్ హెచ్ జి వివరాలను క్యాడర్ ఇచ్చి సహకరించాలని కోరడమైనది .నాగేశ్వర రెడ్డి ఫీల్డ్ ఎంటి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి క్యాడర్ గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటిని సర్వే చేసి సర్వేల ప్రకారం గా వచ్చిన రైతులకు పిఎండిఎస్ ప్లానింగ్ చేయాలని తెలియజేయడం జరిగింది హాజరైన వారు సీసీలు, వివో ఏలు , విఏఏలు, విహెచ్ఎలు, ఎంసీఏ శివశంకర్, ఎన్ ఎఫ్ ఎల్ టు గౌరీ, డిజిటల్ ఎల్ట్ వెంకటేశ్వర్లు, ఐ సి ఆర్ పి లు పకృతి వ్యవసాయసిబ్బంది మరియు రైతులు సమావేశంలో పాల్గొన్నారు.




# అధికారులు బాధ్యతగా పనిచేయాలి..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి



కర్నూలు(విజయ సారథి): నగరంలోని వీధుల్లో ఎలాంటి సమస్యలున్నా వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. నగరంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఆయన మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా త్రాగునీటి సమస్య, దోమలు, కుక్కల బెడదపై చర్చించారు. నగర ప్రజలకు సమయానికి త్రాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నగరంలోని ఏ ఒక్కరూ నీరు అందడం లేదని ఫిర్యాదు చేయకుండా ఉండేలా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రతి వీధిలోని మురుగు కాలువలు శుభ్రంగా ఉండాలని, చెత్తను ఎప్పటికప్పుడు సేకరించాలన్నారు. వీధి కుక్కల సమస్యను సీరియస్గా తీసుకోవాలని చెప్పారు. పాతబస్తీలో కుక్కల దాడులు జరిగిన విషయాన్ని ప్రస్తావించి.. ఇలాంటివి మరోసారి పునరావృతం కాకుండా చూడాలన్నారు. నగరంలో ఉన్న పార్కుల పరిస్థితిపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలన్నారు. దీంతో పాటు దోమలను అరికట్టేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. తన ఫ్యాక్టరీ నుండి ఉచితంగా హైపో ద్రావణం అందజేస్తున్నానని.. దీన్ని పూర్తి స్థాయిలో వినియోగించి దోమల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఇక భూమిపూజ చేసిన పనులన్నీ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇక స్పీడ్ బ్రేకర్స్ వేసి వాటిని గుర్తుపట్టకుండా అలాగే వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని.. స్పీడ్ బ్రేకర్ ఉందని గుర్తుపట్టేందుకు పెయింటింగ్ వేయాలన్నారు. నగరంలో ఉన్న 107 టాయిలెట్ల నిర్వహణ పక్కాగా జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవీంద్ర బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్టాక్ మార్కెట్ పెట్టుబడులు అనుకూలం కావు

## మార్కెట్ల కుదేలుపై రాహుల్ వ్యాఖ్యల

పాట్నా,ఏప్రిల్ 7:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత స్టాక్ మార్కెట్ల పతనంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో కాంగ్రెస్ పక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. స్టాక్ మార్కెట్లో అపరిమిత డబ్బు సంపాదిస్తున్నప్పటికీ, అందరికీ దాని ప్రయోజనం లభించదని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు స్టాక్ మార్కెట్లో పతనానికి దారితీశారు. ఇక్కడి ప్రజలలో ఒక శాతం కంటే తక్కువ మంది స్టాక్ మార్కెట్లో తమ డబ్బును పెట్టుబడి పెట్టారు. అంటే స్టాక్ మార్కెట్ మీకు అనువైన స్థలం కాదు. దానిలో అపరిమిత డబ్బు సంపాదిస్తారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com